RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 | సంచిక :76 | హైదరాబాద్ | సోమవారం, ఏప్రిల్ 21, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

నాలుగు రోజులు తేలిక పాటి వర్షాలు

హైదరాబాద్,ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి): తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. వర్షాలు పడే అవకావమున్న జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం నుంచి సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది.సోమవారం నుంచి మంగళవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డిలో వానలు పడే అవకాశముందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. బుధవారం నుంచి గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌తో పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

భారత్‌లో పెరుగుతున్న బ్రెయిన్ డిజార్డర్ కేసులు

హైదరాబాద్,ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి): ఆరోగ్య రంగంపై ఒత్తిడి పెరగడానికి మెదడు రుగ్మతలు ప్రధాన కారణాల్లో ఒకటి. భారతదేశంలోనూ బ్రెయిన్ డిజార్డర్ కేసులు పెరుగుతున్నది. మన శరీరాన్ని మెదడు నియంత్రిస్తూ వస్తుంటుంది. అందులో ఎలాంటి సమస్య వచ్చినా మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థాయిలో మెదడు ఆరోగ్య సంరక్షణ ప్రాపత్య, నాణ్యతను మెరుగుపరిచేందుకు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ 'బ్రెయిన్ హెల్త్‌పై జాతీయ స్థాయి టాస్క్‌ఫోర్స్‌ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు శనివారం ఆఫీస్ మెమోరాండం జారీ చేసింది. మెమోరాండం ప్రకారం.. 'మెదడు ఆరోగ్యం అనేది ఒక ఉద్భవిస్తున్న సమస్య. దీన్ని మెరుగుపరచడం ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడం మాత్రమే కాదు.. ఆరోగ్య రంగంపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ దిశగా కీలకమైన ముందడుగు వేస్తూ ఆరోగ్యశాఖ.. ఓ ప్రణాళికను ప్రారంభించింది. 'నేషనల్ టాస్క్ ఫోర్స్ ఆఫ్ బ్రెయిన్ హెల్త్' యాక్సెస్‌ను పెంచడానికి, చికిత్స నాణ్యతను మెరుగుపరచడానికి ఏర్పాటు చేసింది. దేశంలో అనేక రకాల బ్రెయిన్ డిజార్డర్స్ వచ్చే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. యువత సైతం బాధితులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భారతదేశంలో మెదడు రుగ్మతలపై మెమోరాండం..

న్యూరోలాజికల్ డిజార్డర్స్ డిసేబిలిటీ అడ్జస్టెడ్ లైఫ్ ఇయర్స్ (DALY)కి ప్రధాన కారణం, ప్రపంచవ్యాప్తంగా మరణాలకు రెండవ ప్రధాన కారణం బ్రెయిన్ డిజార్డర్స్‌గా నిపుణులు పేర్కొంటున్నారు. డిజార్డర్స్ కారణంగా ఏటా 90లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. గత మూడు దశాబ్దాలుగా భారతదేశంలో నిర్వహించిన చాలా అధ్యయనాలు స్ట్రోక్, మూర్ఛ, పార్కిన్సన్స్ వ్యాధి, చిత్తవైకల్యంతో సహా మెదడు వ్యాధుల భారం పెరుగుతున్నట్లు గుర్తించాయి. పట్టణ భారతీయ జనాభాలో ఎక్కువ కేసులు కనిపిస్తున్నాయి. సంరక్షణ, సామాజిక-ఆర్థిక స్థితి, ప్రాంతం, లింగం ఆధారంగా అనేక రకాల అసమానతలు కొనసాగుతున్నాయి. దీనికి సంబంధించి జులై 15న టాస్క్‌ఫోర్స్ నివేదిక సమర్పించనున్నది. మన మెదడు నాడీ వ్యవస్థలో ఒక భాగమని ఇక్కడ తెలుసుకోవడం ముఖ్యం. నరాల నెట్‌వర్క్ శరీరంలో సంకేతాలను ప్రసారం చేస్తుంది. మెదడు సంబంధిత రుగ్మతల కేసులు కొన్ని రకాల ఇన్ఫెక్షన్‌లు, కణితుల వల్ల, ఆటో ఇమ్యూన్‌గా ఉండడం వల్ల సంభవించవచ్చు.

మెదడు సంబంధిత వ్యాధుల గురించి..

మెదడు వ్యాధుల కేసులు భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సమస్యగా మారాయి. సకాలంలో రోగ నిర్ధారణ, చికిత్స లేకపోవడం వల్ల, ప్రమాదం పెరిగే ప్రమాదం ఎక్కువగా కనిపిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి 6 మిలియన్ల (60 లక్షలు) కంటే ఎక్కువ మందిని ప్రభావితం చేస్తుంది. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ 44 మంది పిల్లలలో ఒకరికి వస్తుంది. మెదడు కణితులు, ఇతర నాడీ వ్యవస్థ క్యాన్సర్లు చాలా అరుదు. అన్ని క్యాన్సర్లు 1.3శాతం ఉన్నాయి. మూర్ఛ వ్యాధి ప్రపంచ జనాభాలో 1.2శాతం మందిని ప్రభావితం చేస్తుంది. ఇందులో 30 లక్షల మంది పెద్దలు, 4.70 లక్షల మంది పిల్లలు బాధితులుగా ఉన్నారు. మానసిక అనారోగ్యం చాలా సాధారణం, ఇది 5 మంది పెద్దలలో ఒకరిని ప్రభావితం చేస్తుంది. మల్టిపుల్ స్క్లెరోసిస్ అనేది దాదాపు 10లక్షల మందిని ప్రభావితం చేస్తున్నది. ప్రతి సంవత్సరం దాదాపు 8 లక్షల మందికి పక్షవాతం బారినపడుతున్నారు.

సముద్రంలో కూలిన రెండు జపాన్ నేవీ హెలికాప్టర్లు

జపాన్‌కు చెందిన రెండు నేవీ హెలికాప్టర్లు శనివారం రాత్రి పసిఫిక్ మహా సముద్రంలో కూలిపోవడంతో ఒకరు ప్రాణాలు కోల్పోవగా, మరో ఏడుగురు గల్లంతయ్యారు. వీరికోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఆదివారం ఉదయం 12 యుద్ధ నౌకలు, ఏడు విమానాలు గాలించడానికి బయలుదేరాయి. జపాన్ తీర రక్షణ గస్తీ బోట్లు, విమానాలు కూడా గాలింపులో పాల్గొన్నాయి. ప్రమాదానికి గురైన రెండు హెలికాప్టర్లలో ఒక్కో దానిలో నలుగురేసి నావికులు ఉన్నారు. టోక్యోకు దక్షిణాన 600 కిమీ దూరంలో ఇజు దీవుల్లో ఈ ప్రమాదం జరిగిందని జపాన్ రక్షణ మంత్రి మినోరు కిహారా విలేఖరులకు చెప్పారు. మారిటైమ్ సెల్ఫ్‌డిఫెన్స్ ఫోర్స్ నుంచి ఈ రెండు ఎస్‌హెచ్ 60 కె చాపర్స్ ఒక్కోటి నలుగురేసి నావికులతో శిక్షణ కోసం బయలుదేరాయని, తొరిషిమా ద్వీపం దగ్గర శనివారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత కమ్యూనికేషన్ కోల్పోయాయని చెప్పారు.

కూలిపోడానికి కారణం తక్షణం తెలియదని, అయితే కూలిపోయే ముందు ఇవి ఢీకొని ఉంటాయని అధికారులు చెప్పారు. ప్రమాదానికి కారణం తెలిసేవరకు ఈ ఎస్‌హెచ్ 60 హెలికాప్టర్ల శిక్షణ రద్దవుతుందని, తగిన నివారణ చర్యలు తీసుకుంటామని నేవీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అడ్మిరల్ రియో సకై పేర్కొన్నారు. సహాయక బృందాలు సముద్రంలోంచి విమాన డేటా రికార్డర్, బ్లేడ్‌లను , అదే ప్రదేశంలో విమాన తునకలుగా భావిస్తున్న వాటిని సేకరించారు. గల్లంతైన వారికోసం తమ దేశం కూడా సహకరిస్తుందని జపాన్ లోని అమెరికా రాయబారి రెమ్మా ఇమాన్యుయేల్ పేర్కొన్నారు. ఈ విపత్తు సమయంలో మృతుల కుటుంబాలను ఆదుకోవడం, ధైర్యం కల్పించడమే తమ ప్రధాన లక్షమని ఆయన వివరించారు. రెండు ఇంజిన్లతో కూడిన ఈ హెలికాప్టర్లను జపాన్ లోని మిత్సుబిషీ పరిశ్రమ తయారు చేయగా, సికోర్స్కీ సంస్థ అభివృద్ధి చేసింది. వీటిని సీహాక్స్ అని అంటారు.

శనివారం రాత్రి యాంటీసబ్‌మెరైన్ శిక్షణలో ఈ హెలికాప్టర్లు ఉండగా ప్రమాదం జరిగింది. వీటిలో ఒకటి రాత్రి 10.38 గంటల ప్రాంతంలో కమ్యూనికేషన్ కోల్పోయిందని రక్షణ మంత్రి కిహారా తెలిపారు.

ఒక హెలికాప్టర్ నాగసాకి విమానాశ్రయానికి చెందినది కాగా, మరోకటి టొకుషిమా విమాన స్థావరానికి చెందినది. శిక్షణలో పాల్గొన్న మూడో హెలికాప్టర్ పైలట్‌ను అధికారులు ప్రమాదంపై వివరాలు ఆరా తీశారు. ఈ ఎస్‌హెచ్ 60 కె విమానాలు యాంటీ సబ్‌మెరైన్ నౌకలను ధ్వంసం చేస్తాయి. ఇతర కార్యకలాపాలకు కూడా వీటిని వినియోగిస్తారు.

రిక్షాలో వచ్చి ఓటు వేసిన త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ఆయన భార్య. పాలకపార్టీల్లో వార్డుమెంబర్లు,సర్పంచ్ అయితేనే ఖరీదైన వాహనాల్లో తిరుగుతున్న ఈరోజుల్లో మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసినా అత్యంత నిరాడంబరంగా జీవించడం కమ్యూనిస్టులకే చెల్లింది

ఉత్కంఠ పోరులో ఒక పరుగు తేడాతో బెంగళూరు ఓటమి

హైదరాబాద్,ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి): ఐపిఎల్ 17వ సీజన్ లో ఉత్కంఠభరిత పోరులో బెంగళూరుపై కోల్ కతా జట్టు విజయం సాధించింది. చివరి బంతి వరుకు సాగిన ఈ మ్యాచ్ లో ఒక పరుగు తేడాతో బెంగళూరు ఓడిపోయింది. కోల్ కతా నిర్ధేశించిన 223 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 221 పరుగులకు ఆలౌట్ అయ్యింది. బెంగళూరు బ్యాట్స్ మెన్లలో విల్ జాక్స్(55), రజత్ పటిదార్(52)లు అర్ధ శతకాలతో మెరవగా.. ప్రభుదేశాయ్(24), దినేష్ కార్తిక్(25), కరన్ శర్మ(20)లు మెరుపు మెరిపించినా లాభం లేకపోయింది.

చివరి బంతికి బెంగళూరు జట్టుకు రెండు పరుగులు కావాలి. ఈ సమయంలో క్రీజులో ఉన్న ఫర్గుసన్ షాట్ కు యత్నించగా.. ఫీల్డర్ బంతి అందుకోవడంతో రెండో పరుగు తీసే క్రమంలో రనౌట్ అయ్యాడు. దీంతో కోల్ కతా ఒక పరుగు తేడాతో బెంగళూరును ఓడించింది.



సంపాదకీయం

టెస్లా ప్రకంపనలు

అమెరికన్ బిలియనీర్ ఎలెన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా విద్యుత్ వాహనాలు త్వరలో భారతదేశ మార్కెట్‌లో ప్రవేశించబోతున్నాయనే వార్తలు దేశీయ ఆటోమొబైల్ రంగంలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఎప్పటి నుంచో భారతదేశ మార్కెట్‌పై కన్నేసి కేంద్రంతో అనేక దఫాలు లాబీయింగ్ చేసిన మస్క్ ప్రయత్నాలు కొంత మేరకు ఫలించడంతో కేంద్రం మెత్తబడి కొన్ని షరతులతో విదేశీ విద్యుత్ వాహనాలకు అనుమతి ప్రకటించింది. ఎలెన్ మస్క్ ఈ నెల 22వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీతో స్వయంగా భేటీ కాబోతున్నారు. ఈ భేటీ తర్వాత కీలక ప్రకటన రావచ్చని అంటున్నారు. ఇప్పటికే టెస్లా వాహన ఉత్పత్తికి రారమ్మంటూ అనేక రాష్ట్రాలు మస్క్‌కు ఆహ్వానాలు పంపాయి. మోడీతో భేటీ తర్వాత ఏ రాష్ట్రంలో టెస్లా విద్యుత్ వాహన ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తారో ప్రకటన రావచ్చని చెబుతున్నారు. టెస్లా ప్రవేశంతో దేశీయ ఆటోమొబైల్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు రావొచ్చని నిపుణులు అంటున్నారు. ఈ ఏడాది లేదా వచ్చే ఏడాది ప్రారంభం నాటికల్లా టెస్లా వాహనాలు భారత్‌కు దిగుమతి అవుతాయని, మూడేళ్ళల్లో ఇక్కడే ఉత్పత్తి అవుతాయని టెస్లాను ఉటంకిస్తూ కేంద్ర అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇవి వాహనాల విద్యుత్ ఉత్పత్తి భారత్‌లో చేపట్టడానికి టెస్లాతో పాటు విన్‌ఫాస్ట్, చైనాకు చెందిన బివైడి, కియా, స్కోడా, మెర్సిడెస్‌బెంజ్, బిఎండబ్లు కంపెనీలు క్యూ కట్టాయి. ఇందులో ఏ కంపెనీలు ముందుగా వస్తాయో ఇప్పటికైతే తెలియదు. విదేశాల నుంచి కార్ల దిగుమతులపై ప్రభుత్వం 60 నుంచి 100 శాతం దాకా కస్టమ్స్ డ్యూటీలు విధిస్తోంది. దీనితో ఇక్కడకు దిగుమతి అయ్యే కార్ల ధర భారతీయులు భరించలేని విధంగా ఉంది. కస్టమ్స్ డ్యూటీలు తగ్గించాలని మస్క్ అనేక మార్లు ఎక్స్‌లో ప్రభుత్వానికి, ప్రధానికి విజ్ఞప్తి చేశారు. కాని కేంద్రం మస్క్ లాబీయింగ్‌కు తలొగ్గలేదు. స్థానికంగా కార్లను ఉత్పత్తి చేస్తేనే కస్టమ్స్ డ్యూటీలు తగ్గిస్తామని, అది కూడా దేశీయ కార్ల కంపెనీలకు నష్టం జరగకుండా షరతులు పెడతామని కేంద్రం సమాధానం ఇచ్చింది. కేంద్రం పెట్టే షరతులకు మస్క్‌తో సహా మరి కొన్ని అంతర్జాతీయ కార్ల కంపెనీలు ఎస్ చెప్పడంతో కేంద్రం ఇటీవలే విదేశీ కార్ల దిగుమతి విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం ప్రకారం విదేశాలకు చెందిన ఏ కంపెనీ అయినా మూడేళ్ళలో భారత దేశంలో కార్ల ఉత్పత్తికి రూ. 4150 కోట్ల పెట్టుబడితో ఫ్యాక్టరీ పెడితే ఆ కంపెనీకి చెందిన విదేశీ కార్ల దిగుమతి సుంకాన్ని 15 శాతానికి తగ్గిస్తామని ప్రకటించింది. అయితే దిగుమతి అయ్యే కార్ల ధరలు రూ. 29 లక్షలకు పైనే ఉండాలని షరతు నిర్ధారించింది. నిజానికి దేశంలో ఎక్కువగా కార్లు 10 నుంచి 25 లక్షల ధరల మధ్య అమ్ముడుపోతున్నాయి. దేశీయంగా మహీంద్ర, టాటా కంపెనీలు ఈరేంజ్ లోనే విద్యుత్ వాహనాలను ఉత్పత్తి చేస్తున్నాయి. రూ. 29 లక్షల పైన ఖరీదు చేసే లగ్జరీ కార్లకు మాత్రమే 15 శాతం సుంకం చెల్లించాలని, ఏడాదికి దిగుమతి చేసే విదేశీ కార్లు 8 వేలకు మించకూడదని కూడా కేంద్రం షరతులు పెట్టింది. ఈ మేరకు కేంద్రం షరతులకు అంగీకరించి ఎంఒయు చేసుకుంటేనే తొలుత కార్ల దిగుమతికి, కార్ల ఉత్పత్తికి రాయితీలు ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. ఈ విధానానికి టెస్లాతో సహా పలు కంపెనీలు స్వాగతం చెప్పాయి. అయితే దేశీయ కంపెనీలు మాత్రం టెస్లాను వ్యతిరేకిస్తున్నాయి. దేశంలో ఛార్జింగ్ వ్యవస్థ మెరుగుపరచకుండా విదేశీ కార్ల దిగుమతి, ఉత్పత్తికి పచ్చజెండా ఊపడం పలు దుష్పరిణామాలకు దారి తీస్తుందని దేశీయ ఆటోమొబైల్ కంపెనీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కాని కేంద్రం విద్యుత్ వాహనాల అధికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నది. 2030 కల్లా దేశంలో 30 శాతం కార్లు విద్యుత్‌లోకి మారిపోవాలని దీనివల్ల పర్యావరణంతోపాటు కేంద్రంపై ముడి చమురు భారం, వ్యక్తిగతంగా కార్ల వినియోగదారులపై ధరల పోటు తగ్గుతుందని, ఇది అందరికీ ఆమోదయోగ్యం అవుతుందని కేంద్రం చెబుతున్నది. దేశంలో పెట్రోల్ బంకుల మాదిరిగా ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ కార్లకు కీలకమైన లిథియం ఇయాన్ బ్యాటరీల ఉత్పత్తిని కూడా కేంద్రం ప్రోత్సహిస్తున్నది. తద్వారా దేశంలో విద్యుత్ వాహనాల శకం ప్రారంభమవుతుందని ఇప్పటికే చైనా, అమెరికా, జపాన్ లాంటి దేశాలతో పోలిస్తే దేశం బాగా వెనుకబడి ఉందని కేంద్రం అంటున్నది. విద్యుత్ కార్ల ఉత్పత్తిలో విదేశీ కంపెనీలతో పోటీ పడితే దేశీయ కంపెనీలు కూడా టెక్నాలజీ పెంచి కార్ల ధరలను కూడా తగ్గిస్తాయని కేంద్రం చెబుతున్నది. దిగుమతి సుంకాలు తగ్గితే విదేశీ కార్ల ధరలు కూడా దేశంలో 20 నుంచి 30 లక్షలకు క్రమంగా తగ్గవచ్చని ఆటోమొబైల్ కంపెనీలు కూడా అంటున్నాయి. మొత్తంగా టెస్లా ఎంట్రీతో ఆటోమొబైల్ స్వరూప స్వభావాలు సమూలంగా మారుతాయనడంలో సందేహం లేదు.

మానవ మనుగడకు సవాలుగా మారిన కాలుష్యం

సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా, కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయి. ఈ క్రమంలోంచి వచ్చిందే 'ప్రపంచ ధరిత్రి దినోత్సవం'. ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 22న 'ధరిత్రి దినోత్సవం' జరుపు కుంటున్నారు. ... 1962లో అమెరికన్ సెనెటర్ నెల్సన్‌కి వచ్చి న ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రీ దినోత్సవం. 1969లో నెల్సన్ మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ తన మిత్రులకు మరియు ఒక వార్తాపత్రిక ద్వారా ప్రజలకూ ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్స వం జరిగింది. ఆరోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించు కునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచ వ్యాపితమైంది. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షుట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు. అప్పటి నుంచీ సుస్థిర అభివృద్ధి కోసం ధరిత్రి దినోత్సవం జరుపుకుం టున్నాం. ప్రపంచ వ్యాప్తంగా 175 కంటే ఎక్కువ

దేశాల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్ధే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తరగని, పునర్వినియోగించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి..పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై వలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతున్నది. భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణురియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఎదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల...

పుస్తకం హస్తభూషణం..మస్తిష్క వికాస సాధనం..!

పుస్తకం హస్తభూషణమే కాదు మస్తష్క వికాసనం కూడా అని మనకు తెలుసు. పుస్తక పఠనం ఓ చక్కని అలవాటు. జ్ఞాన భాండాగారంగా పూజించబడే పుస్తకాలను సరస్వతి రూపాలుగా కొలుస్తాం. పుస్తకం విశ్వాన్ని పరిచయం చేస్తుంది, వింతలు విడ్డూరాలను విప్పి చూపుతుంది. పుస్తకం మానవాళి మేధోశక్తిని పోషిస్తుంది. పుస్తకం అక్షరాల కుప్ప కాదు, జ్ఞాన జ్యోతిని వెలిగించే ఇంధనం. పుస్తకం మనో నేస్తం, సమాజోద్ధరణకు ఊతం. ప్రపంచాన్ని పరిచయం చేస్తూ, నూతన ఆవిష్కరణాగ్నికి ఆజ్యం పోసేది పుస్తక పఠనమే. లోక రీతు, శాస్త్ర ప్రగతులు, సాంకేతిక జిలుగులు, అజ్ఞానాన్ని పారద్రోలే మహోజ్వల వెలుగులను నింపగల మహాశక్తివంతమైంది పుస్తకమే కదా. జ్ఞాన లోతులను పరిచయం చేస్తూ, ప్రపంచ సమస్యలకు సరైన సమాధానం ఇవ్వగల మోధో నిధి పుస్తకమే. పుస్తక శక్తికి కొలమానం లేదు, పుస్తకానికి తత్సమానమైన అమూల్య వస్తువు మరొకటి లేదు. పుస్తకం ఓ నిశ్శబ్ద విప్లవ జెండా. పుస్తకం ఒక శక్తివంతమైన ఆయుధం. ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక విద్యార్థి, ఒక గురువు ప్రపంచ గతిని మార్చగలరని నమ్ముదాం. పుస్తకాలు మన అంతరాత్మను ప్రతిబంభించే అద్దం లాంటివని, ఒక మంచి పుస్తకం మనల్ని మరో అద్భుత ప్రపంచాన్ని పరిచయం చేస్తుందని విశ్వసిద్దాం. పుస్తకాన్ని కడదాక ప్రాణ మిత్రుడి వలె హృదయాంతరంగాల్లో పదిలపరుచుకునే ప్రయత్నం చేద్దాం.

ప్రపంచ పుస్తకం మరియు ముద్రణ హక్కుల దినోత్సవం-2024:

పుస్తకాలు గతానికి, భవిష్యత్తుకు వారధిగా, విభిన్న సంస్కృతులు/తరాలను కలిపే మాధ్యమాలుగా ప్రపంచ మానవాళినా ఏకం చేస్తూ అమూల్య సేవలను అందిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 7,000లకు పైగా భాషలు మాట్లాడే ప్రజలు ఉన్నారు. ఈ భాషల్లో కొన్ని నిరాదరణకు లోనవుతో అంతరించే అంచున ఉండడంతో వాటి సంరక్షణ ఆవశ్యకతను మానవాళికా అవగాహన కల్పించేలా నిమిత్తం యునెస్కో నడుం బిగించడం హర్షదాయకం. స్వదేశీ జాతుల భాష పరిరక్షణ, పుస్తక రచయితలు, ముద్రణకు దోహదవడుతున్న పబ్లిషర్స్, పుస్తక విక్రేతలు, గ్రంథాలయాధికారులు, గ్రంథాలయాలను నెలకొల్పే సంస్థల నిర్వాహకులకు కృతజ్ఞతలు చెలియజేయాలనే సదుద్దేశంతో ప్రముఖ ఆంగ్ల రచయిత విలియమ్ షేక్స్‌ఫియర్ వర్ధంతి (23 ఏప్రిల్ 1616) రోజున "ప్రపంచ పుస్తకం మరియు ముద్రణ హక్కుల దినోత్సవం (వరల్డ్ బుక్ అండ్ కాపీ రైట్స్ డే)" జరుపుకోవాలని 1995లో యునెస్కో ప్రపంచ దేశాలను కోరడం సముచితంగా ఉన్నది. పుస్తక ప్రాధాన్యతను గుర్తించి పుస్తక పఠనానికి జీవనశైలిలో సింహభాగం కేటాయించాడాన్ని ప్రోత్సహించే కృషిలో భాగంగా ప్రతి ఏట 23 ఏప్రిల్ రోజున ప్రపంచవ్యాప్తంగా ఈ వేడుకలు ఘనంగా పాటించుట జరుగుతోంది. ఈ ఏడాది ప్రపంచ పుస్తకం, ముద్రణ హక్కుల దినం-2024 నినాదంగా "రీడ్ యువర్ వే" అనే అంశాన్ని ఎంపిక చేశారు. పుస్తక ముద్రణలు, ముద్రణ హక్కుల(కాపీ రైట్స్)ను సంరక్షించుకోవడం మన కనీస బాధ్యతగా సదా భావించాలి.

జ్ఞాన భాండాగారాలుగా గ్రంథాలయాలు :

గ్రంథాలయాల సందర్శన, వ్యక్తిగత గ్రంథాలయాన్ని నిర్మించుకోవడం, పుస్తక పఠన సంఘాలను ఏర్పాటు చేసుకోవడం, విలక్షణ పుస్తకాల సేకరణ చేసే అభిరుచిని కలిగి ఉండడం, స్నేహితులు పుస్తకాలను మార్చుతుంటూ చదువు కోవడం, పుస్తక పఠన ప్రాధాన్యతలను వివరించడం, పుస్తక పఠన పోటీల నిర్వహణ, పాఠశాలల్లో పుస్తక పఠనాన్ని ఆదరించడం, పుస్తకాన్ని జీవితకాల నేస్తంగా భద్రపరుచుకోవడం లాంటి అంశాలను జాతీయ పుస్తక పఠన దిన వేదికల్లో విద్యార్థుల ముందు చర్చించాలి. 1990లో "హోవర్డ్ బెర్గ్" రికార్డు స్థాయిలో నిమిషానికి 25,000 పదాలు చదవడంతో అత్యంత వేగంగా చదివిన వ్యక్తిగా గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కించుకున్నారు. సాధారణ పాఠకులు నిమిషానికి 300 వరకు పదాలు చదువగలుగుతారు. అన్నీ జోన్స్ అనబడే పాఠకురాలు హారీ పోట్టర్ పుస్తకాన్ని నిమిషానికి 4,200 పదాల వేగంతో 47 నిమిషాల్లో చదివి ప్రపంచ పఠన బహుమతిని గెలుచుకున్నారు. మన పిల్లలు ఘన కార్యం చేసినపుడు ఓ మంచి పుస్తకాన్ని బహుమతిగా ఇవ్వడాన్న తల్లితండ్రులు పాటించాలి. పుస్తక పఠనాభిరుచితో మేధో వ్యాయామం జరిగి చురుకుగా తయారవుతారు. వాడవాడలా పుస్తక క్లబ్‌లు ఏర్పాటు చేయాలి.

పుస్తక పఠన ప్రయోజనాలు :

పుస్తకాలు అపూర్వ వినోద, విజ్ఞాన కోవెలలుగా భావించబడాలి. పుస్తకాన్ని పది మందికి అందుబాటులో ఉంచుట ద్వారా విజ్ఞాన వితరణకు దోహదపడిన వారమవుతాం. జ్ఞాపకశక్తిని పెంపొందించుట, ఏకాగ్రతను సాధించుట, మానసిక ఒత్తిడిని కలిగించుట, కాస యంత్రంగా పని చేయుట లాంటి ఇతర ప్రయోజనాలు పుస్తక పఠనంతో కలుగుతాయి. పుస్తక పఠనంతో జీవన సంక్లిష్టతలను అధిగమించడం, మేధావిగా రాణించడం, సృజనను పెంపొందించడం, జ్ఞాపకశక్తిని పెంచడం, అనుమానాలను/అజ్ఞానాన్ని తరిమేయడం, వదకోశాలను పెంచుకోవడం,జీవన లక్ష్యాలను అధిగమించడం, జీవనోపాధిని పొందడం, కుటుంబ సభ్యులను విద్యావంతులుగా మార్చడం, సహానుభూతిని పోషించడం, నిద్ర సమస్యలు తొలగడం, వినోద విందులు చేసుకోవడం, విద్యావంతుడిగా గుర్తింపు పొందడం, మెదడు చురుకుదనం పెరగడం, ప్రేరణ కలిగించడం, నైపుణ్యాలను పొందడం, పలు ప్రశ్నలకు సమాధానాలు లభించడం, మంచి స్నేహితులను పొందగలగడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, అసమానతల కట్టడి, ప్రపంచ శాంతి, సమ న్యాయం లాంటి సవాళ్ళను అధిగమించడానికి పుస్తకాలు, పుస్తక పఠనాలు నిరంతర సేవలను చేస్తున్నాయని గమనించాలి.

నేటి నానో, డిజిటల్ విప్లవయుగంలో పుస్తక పఠనాభిరుచి పలుచబడుతోంది. చదవడం మానేసి టివి/గూగుల్ సైట్స్ చూసే కల్చర్‌ను అలవర్చుకుంటున్నాం. బుక్ కల్చర్‌ను నిర్లక్ష్యం చేస్తూ లుక్ కల్చర్‌కు అలవాటు పడుతున్నాం. గూగులమ్మ కన్న పుస్తక సరస్వతే మిన్న అని విద్యార్థులకు వివరిద్దాం. జ్ఞాన సంపదను తరతరాలకు అందజేస్తున్న పుస్తకాలు మనకు అపూర్వ ఆస్తులుగా నిలవాలి. పుస్తకాన్ని నమ్మిన వారు పుణీతులైనారు. అక్షరాలు కొలువైన పుస్తకాలు సమాజ ప్రగతి రథాలుగా మారాలి. ప్రపంచ మానవాళిని అక్షరాస్యులుగా, విద్యావంతులుగా మార్చగలిగే నిశ్శబ్ద శక్తిరూపం పుస్తకమే అని గమనించి పుస్తక పఠనాన్ని మహాయజ్ఞంగా కొనసాగిద్దాం.

విజయీభవ

యూపీఎస్సీ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల అభ్యర్థుల ప్రతిభ నింగికెగిసింది. ఏకంగా రెండో ర్యాంక్ సాధించడం ద్వారా మరోసారి తెలుగుజాతి కీర్తి పతాకానికెక్కింది.

సుమారు అరవై మంది తెలుగు తేజాలు విజయబావుటాను ఎగురవేశారు. వారికి అభినందనలు. శుభాకాంక్షలు. వీరంతా ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ తదితర అఖిల భారత సర్వీసు(ఏఐఎస్)ల్లో సేవలందించ బోతున్నారు. ప్రజాసేవ చేయడానికే సివిల్సు ఎంపిక చేసుకున్నామని చెప్పడం మంచి పరిణామం. వెనుకబడిన ప్రాంతంగా పరిగణించే మహబూబ్నగర్ జిల్లాకు చెందిన పలువురు అత్యుత్తమ ప్రతిభ కనపర్చడం సంతోషం కలిగిస్తున్నది. ఊతమిస్తే ఎంతవరకైనా ఎదుగుతామని చెప్పకనే చెప్పారు అభ్యర్థులంతా. ఆయా సామాజిక తరగతులకు చెందిన వీరు, భవిష్యత్ తరాలకు సేవలందించే అధికారిక ప్రతినిధులు. ఏఐఎస్ అధికారుల శక్తి, సామర్థ్యాలు, నైపుణ్యం సమాజానికి ఉపయోగపడాలి.

ప్రతియేటా యూపీఎస్సీ కేవలం 180 మంది ఏఐఎస్లను మాత్రమే ఎంపిక చేస్తుంది. వీరంతా అత్యంత ప్రతిభావంతులై ఉంటారు. అధికారాలను చెలాయిం చడమే వీరి అధికారం కాదు, దాన్ని ప్రజలు, పేదలు, అణగారిన తరగతుల ప్రయోజనాల కోసం వాడటం ప్రధానం. కీలకం కూడా. ప్రజాసేవ చేయాలంటే సమాజంపై విస్తృత అవగాహన ఉండాలి. సమస్యలపై లోతైన అధ్యయనమూ తప్పనిసరి. చట్టాలు, విధానాలకు మానవతా విలువలను జోడించి మంచి పరిపాలనను అందించడమే కర్తవ్యంగా భావించాలి. దేశంలో సివిల్ సర్వీసులకు చాలా ప్రాముఖ్యత ఉంది. అభివృద్ధిలో ఏఐఎస్ల పాత్ర గొప్పదనే చెప్పాలి. అయితే పరిస్థితులు మారుతున్నాయి. ఐఏఎస్లోనూ అది చోటుచేసు కుంటున్నది. ప్రజాసేవ మసకబారి స్వయంసేవకు పూనుకుంటున్నారు. పాలకులు, కార్పొరేట్ల సేవలో తరిస్తున్నారు. విధానాల రూపకల్పనలోనే తప్పులు దొర్లుతున్నాయి. తద్వారా దేశాభివృద్ధి కుంటు పడుతున్నది. దీంతో ప్రజల తిరుగుబాటును చవిచూడాల్సి వస్తున్నది. పబ్లిక్ సర్వీసు నుంచి ప్రయివేటు సర్వీసుకు మళ్లుతున్న దుస్థితి కనిపిస్తున్నది. కార్పొరేట్ల బాగోగులు కాకుండా అట్టడుగు స్థాయి మట్టి మనుషుల మనుగడపై దృష్టిపెట్టాలి. శిక్షణ నుంచే ఆ అభిమతాన్ని నరనరాల్లోనూ ఇమడ్చుకోవాలి. కొందరు చేసే దిగజారుడు పనులతో సాంతం వ్యవస్థ తు(త)ప్పు(న)పడుతున్నది. మోకాళ్ల మీద కూర్చుని దండాలు పెడుతూ, తమ ప్రాథమిక బాధ్యతను నిర్లక్ష్యం చేస్తున్న వైనాలు ఎన్నో. దీంతో సమాజ ఉద్ధరణ, ప్రజల జీవన ప్రమాణాల మెరుగు ప్రశ్నార్థకమవుతున్నది. కర్తవ్యాల నిర్వహణలో విఫలమవుతున్న పరిస్థితి. పైపెచ్చు సరళీకృత ఆర్థిక విధానాల అమలు నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయిల్ దేశాలతో ఒప్పందాల్లో భాగంగా ఇస్తున్న పరిపాలన, సైనిక శిక్షణతో ఏఐఎస్లను విధానపరంగానే విభిన్నంగా తయారు చేస్తున్నారు. పెట్టుబడిదారి విధానాలను మస్తిష్కంలో నింపి క్షేత్రస్థాయిలో పేదలకు వ్యతిరేకంగా పనిచేయిస్తుండటం గమనార్హం. ఏఐఎస్ అనేది కెరీర్ ఆప్షనేకాదు, జాతికి సేవలందించగలిగే గురుతర బాధ్యత. లక్ష్యాల్లో జీతాలు, సమాజంలో గౌరవం అందుకునే వీరంతా, పేదల పక్షపాతులుగా ఉండాలి. నిరుద్యోగులకు దారి చూపించాలి. బాధితులకు బాసటగా నిలవాలి. కాగా పదేండ్ల కిందటి ఉన్నతాధికారులు, ఇప్పటి వారికి తేడా స్పష్టంగా కనిపిస్తున్నది. సరైన విధానాలను రూపొందించి అమలు చేయడం ద్వారా పాలకులచేత కాకుండా ప్రజలచేత శభాష్ అనిపించుకోవాలి. ఆ కోవకు చెందిన ఐఏఎస్ అధికారే ఎస్.ఆర్ శంకరన్. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం రూపకర్త. వెట్టిచాకిరి నిర్మూలన, అటవీ హక్కుల చట్టం, ఎస్సీ కార్పొరేషన్కు ఊపిరులూదిన ఐఏఎస్. 1984లో సాంఘీక సంక్షేమ గురుకులాల వ్యవస్థ ఏర్పాటులో, 2004లో ప్రభుత్వంతో మాట్లాడి మవోయిస్టులను చర్చలకు ఆహ్వానింపజేయడంలో ఆయనదే కీలకపాత్ర. ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో పనిచేసిప్పుడు ఆయన్ను అప్పటి ప్రభుత్వాలు బదిలీ చేయగా, అందుకు వ్యతిరేకంగా ప్రజలే ఆందోళన చేసిన పరిపాలనాదక్షుడు. ఆయన్ను ఐఏఎస్ గాంధీ అని పిలిచేవారు. శంకరన్ సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషన్ పురస్కారానికి ఎంపిక చేసినా, సున్నితంగా తిరస్కరించిన గొప్పవ్యక్తి. నేటి ఐఏఎస్లు ఎస్ఆర్ శంకరన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆ బాటలో నడవాలి. పేదల కోసం ఎంతటి త్యాగాలకైనా వెనుతిరగని వ్యక్తిత్వాన్ని ఒంటపట్టించు కోవాలి. అప్పుడే తమ లక్ష్యమైన ప్రజాసేవ చేయాలనే సంకల్పం నేరవేరుతుంది. విజయీభవ.

కల్తీ.. కల్తీ!

'కొద్దికొద్దిగా మనం కోల్పోతాం, ఆరోగ్యాన్నీ, ఆయువును, తాజా తాజాగా కనపడే ఆహార పదార్థాల మెరుపు సోయగాల వలలకు, కొద్ది కొద్దిగా మన దేహాలను విడిపోతాం' ఇది కల్తీలపై కవిత్వం పంక్తి. నిజంగా మనం కొద్ది కొద్దిగానే కోల్పోతున్నాం. ఎవ్వరమూ దీనిపై బెంగపడటం లేదు. రందీ లేదు, రాద్ధాంతమూ లేదు. మన యోగక్షేమాల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రభుత్వాలకూ దీనిపై పెద్ద పట్టింపూ లేదు. ఇంతకన్నా జాతీయ అంతర్జాతీయ, శాస్త్ర సాంకేతిక అంశాలు పెద్దవేవో వాటి కుంటాయి కదా. వాటికోసం తలమునకలై వుంటారు వారు. పోతే వ్యక్తులుగా పోతాం. వ్యవస్థ కదా ముఖ్యం అంటారు వాళ్లు. వ్యవస్థలో మనుషులుంటారో లేదో ఆ నాయక మన్యులకే తెలియాలి మరి! మొత్తానికి కల్తీ మాత్రం మన ఆహారానికి మాత్రమే పరిమితమైపోలేదు. అది ప్రభుత్వ విధానాలకు, రాజకీయాలకు, వారి చిలక పలుకులకూ ఎగబాకి ఇక అందులోంచి బయటపడలేనంతగా విస్తరించింది. కుడితిలో పడ్డ ఎలుకలా, కల్తీలో పడ్డ మనుషులమై కొట్టుకుంటున్నాము. తిండి కల్తీ, తీపి కల్తీ, మాట కల్తీ, మనసు కల్తీ, పాలు కల్తీ, నీళ్లు కల్తీ, గాలి కల్తీ, మందు కల్తీ, విందు క

జాతీయ సివిల్ సర్వెంట్స్ దినోత్సవం సందర్భంగా.. జిల్లా ఐఏఎస్ అధికారులకు ఘన సన్మానం

హైదరాబాద్,ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి): ప్రతి ఏట 21 ఏప్రిల్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ సివిల్ సర్వెంట్స్ దినోత్సవం" ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కరీంనగర్ పౌర సమాజం పక్షాన లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు, అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ సీనియర్ సభ్యులు, విశ్రాంత ప్రధానాచార్యులు లయన్ : కెప్టెన్ : డా : బుర్ర మధుసూదన్ రెడ్డి కరీంనగర్ జిల్లా ఐఏఎస్ అధికారులను ఘనంగా సన్మానించి వారికి నేషనల్ సివిల్ సర్వెంట్స్ డే శుభాకాంక్షలు తెలియదేశారు. ఈ వేదికగా కరీంనగర్ జిల్లాలో సేవలందిస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతీక్ దేశాయ్, అసిస్టెంట్ ట్రేయినీ కలెక్టర్ అజయ్ యాదవ్‌లను డా: బుర్ర మధుసూదన్ రెడ్డి శాలువలతో సన్మానించి పుస్తకాలను అందించారు. ఐఏంస్, ఐపిఎస్ లాంటి సివిల్ సర్వీసుల్లో అవిశ్రాంతంగా అమూల్యమైన సేవలు అందిస్తున్న సివిల్ సర్వెంట్స్ నవభారత నిర్మాణంలో "స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా"గా నిలుస్తూ దేశాభివృద్ధిలో ప్రధాన భూమిక నిర్వహిస్తున్నారని కెప్టెన్ రెడ్డి కొనియాడారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సివిల్ సర్వెంట్స్ నిలుస్తూ సమ్మిళిత సుస్థిరాభివృద్ధి దిశగా అత్యుత్తమ సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతీక్ దేశాయ్, అసిస్టెంట్ ట్రేయినీ కలెక్టర్ అజయ్ యాదవ్‌లు డా: కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

చిన్నారి అక్షయకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం అధైర్య పడొద్దు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి):బాధిత చిన్నారి అక్షయకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం అధైర్య పడొద్దు అని చిన్నారి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ భవేశ్ నేరుగా ఫోన్ చేసి భరోసా ఇచ్చి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యశాఖాధికారులను ఆదేశించారు వివరాల్లోకి వెళ్తే జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్ కు చెందిన కాజ్ పేట నరేష్, సుమలత దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత సంవత్సరం దీపావళి వేడుకలు సమయంలో తన అన్నయ్య టపాకాయలు కాలుస్తుండగా ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న చిన్నారి అక్షయ (7) బట్టలకు అంటుకుని రెండు కాళ్లు, నడుం వరకు తీవ్రంగా కాలి గాయపడింది. ఈ క్రమంలో తన కూతురును ఎంజిఎం ఆస్పత్రిలో వైద్య సేవలు అందించారు. అక్షయ పూర్తిగా కోలుకోలేదని, రెండు కాళ్లలో ఒక కాలికి ఆపరేషన్ చేయాల్సి వస్తుందని వైద్యులు తెలిపారని, దీనికి కనీసం రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చిన్నారి తండ్రి నరేష్ చెప్పిన విషయమై పాపకు వైద్య సేవలపై స్పందించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తక్షణమే పాపకు వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

వైద్యాధికారుల సలహా మేరకు ఇక్కడ సాధ్యపడకపోతే మెరుగైన వైద్య సేవలకు హైదరాబాద్ పంపిస్తామని పాప తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందిస్తామని ధైర్యం కల్పించారు.

సర్దార్ పటేల్ స్టేడియం లో వాకర్స్ ను ఓట్లు అభ్యర్థించిన ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

ఖమ్మం ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో ఖమ్మంలో బీజేపీ విజయం ఖాయమని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ ను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అసాధ్యమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. దేశంలో ఎన్ని పార్టీలు ఏకమైనా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని అవ్వడం ఖాయమని చెప్పారు .

ఖమ్మం ప్రజలు విజ్ఞులు అని వారి ఓటు ఖచ్చితంగా భాజపా కే వేసి అభివృద్ధి కి తమ వంతు దోహదం చేస్తామని తెలపటం చాలా సంతోషం కలిగింది ఆయన అన్నారు.ఖమ్మం జిల్లాలో కమలం గెలుపు తధ్యం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా భాజపా నేతలు గల్లా సత్యనారాయణ, రవికుమార్,దొంతు జ్వాలా కుమార్ తదితరులు ఉన్నారు.

డీకే అరుణ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

బిజెపి పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి)పాలమూరు ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షులు మిర్చి వెంకటయ్య అన్నారు. పట్టణంలోని 19వ వార్డులో ఆదివారం బిజెపి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలలో దేశానికి నరేందర్ మోడీ ఎంతో సేవ చేశారని ఆయనను మరోసారి ప్రధానమంత్రి చేయాలంటే పాలమూరు ఎంపీ బిజెపి అభ్యర్థిగా డీకే అరుణను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. అంతేకాక ప్రతి గ్రామ అభివృద్ధికి నరేంద్ర మోడీ ఎంతో కృషి చేశారని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో డీకే అరుణమ్మను గెలిపించాలని ఆయన కోరారు. అంతేకాక గడిచిన 10 సంవత్సరాలలో నిరుపేదలకు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేశారని, వచ్చే మరో ఐదు సంవత్సరాల పాటు ఉచిత బియ్యాన్ని పేదవారికి పంచే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. కేంద్ర నిధులతోనే గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తున్నారని ఎంపీగా డీకే అరుణ్ గెలిపిస్తే ప్రత్యేక ఎంపీ కోట కింద మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రతి గ్రామాన్ని పట్టణాలను అభివృద్ధి చేసే బాధ్యత ఉంటుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాపనపల్లి మోహన్, నరసింహులు, పోషల్ రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వాడ వాడల కమలం వికాసం

- తాండ్రకు జననీరాజనాలు
- కాంగ్రెస్ కు మొండి చెయ్యి... కమలానికి జనాలు జై....
- తాండ్ర గెలుపు నల్లేరు మీద నడకే...
- అఖండ మెజారిటీతో భాజపా గెలుపు ఖాయం
- కమ్యూనిస్టు కోటలను బద్దలు కొడుతూ... ఖమ్మం ప్రజలు కమలం వైపు పయనం

ఖమ్మం ,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): ఖమ్మం జిల్లాలో భాజపా నేతలు నరేంద్ర మోడీ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ భాజపా పరిపాలన విధానాన్ని ప్రచారం చేస్తూ అన్ని పార్టీల కంటే ముందంజలో ఉధృతంగా పార్టీ శ్రేణులు కథనరంగంలో ముందుకు దూసుకెళు న్నాయి. ప్రచారంలో గాని అన్ని విషయాలలో నెల రోజుల నుండి విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు. మహిళలతో మహిళ శక్తి సదస్సులను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో గద్దెనెక్కి ప్రజలకి మొండి చేసి చూపిచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో చేతితో కమలంపై ఓటు వేసి కాంగ్రెస్ను చిత్తుచిత్తుగా ఓడించాలని వాళు ళ ప్రతినా బూనారు. భాజాపా కు దళిత బహుజన సామాజిక వర్గాలు తమ మద్దతు తెలిపి భాజాపా తరపున విస్తృత పర్యటన ప్రచారం చేపట్టాయి. పలు గ్రామాల నుంచి కమ్యూనిస్టు పార్టీలను వీడి ప్రధాని నరేంద్ర మోడీ పని విధానం పరిపాలన దక్షిత బీజేపీ పార్టీ సిద్ధాంతాన్ని మెచ్చి ప్రభంజనంలా చేరికల పరంపర రోజురోజుకు పెరుగుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఖాళీ చేపిస్తున్న పరిస్థితులు ఖమ్మం పార్లమెంట్లో కనిపిస్తున్నాయి. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు క్యాంపు కార్యాలయంలో జరిగిన పలు సభలలో ఆయన మాట్లాడుతూ అవినీతి కాంగ్రెస్కు కాలం చెల్లిందని, నెరవేర్చలేని దొంగ హామీలతో నోటుకు ఓటు దొంగ, ఆకాశానికి నిత్యం నేస్తానని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దోచుకున్నారని, పరిపాలన రాష్ట్రంలో శూన్యత కనిపిస్తున్నదని, ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి సరిగ్గా నెరవేర్చే కాడ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మా బలం ఇంత అంతా అని ప్రగల్భాలు పలుకుతూ మరొకసారి ప్రజలను వోనగించడానికి రాబోతున్నారని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. కల్లబొల్లి మాటలతో అబద్ధపు హామీలతో ఇంతవరకు అభ్యర్థినే తేల్చుకోలేని అసమర్థ కాంగ్రెస్కు ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు. టిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన తెలంగాణ ప్రజలు బొంద పెట్టారని, అదేవిధంగా కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెసులో కుటుంబంలో పదవుల కుమ్ములాటలు వాళ్ల పతనానికి పరాకాష్టగా నిలిచిందని, ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో వారి కుటుంబీకులకే పార్లమెంటు స్థానాన్ని కేటాయించాలని వారి స్వార్థ బుద్ధికి తార్కాలమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నీతి ధమననీతి అని దోచుకో... దాచుకో... సిద్ధాంతానికి అది నిలువెత్తు నిదర్శనం అని తాండ్ర వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఖతం అవుతుందని ఆయన జోష్యం చెప్పారు. రాబోయేది భాజపా ప్రభుత్వమేనని, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తనను ప్రజలు ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే నిధుల వరద కురిపిస్తానని అభివృద్ధిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాను దేశంలోనే ఆదర్శంగా నిలబెడతానని ఆయన హామీ ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని సామాజిక వర్గాలు తండోపతండాలుగా వచ్చి మోడీ పరిపాలన మెచ్చి భాజాపాతీర్థం పుచ్చుకుంటున్నారని వారిని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని వారికి సరిఅయిన గౌరవం పార్టీ కల్పిస్తుందని, పార్టీ గెలుపు కోసం అవిశ్రాంతంగా పని చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గెలుపే లక్ష్యంగా ఇప్పటికే ప్రచారంలోనూ అన్నింటిలో ముందంజలో ఉండి గెలుపు శిఖరాన్ని అధిరోహించబోతుంది అఖండ మెజార్టీతో భాజపా పార్టీ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడిగే పరిస్థితి కోల్పోయిందని టిఆర్ఎస్ పార్టీ అవినీతి రాజ్యానికి రాజులని వారికి జైలు రాచరిక భవనాలని, వారి రాజకీయం జైలు గోడల మధ్యనే సమాధి చేయబడిందని ప్రజల తీర్పుతో వారు కథవైపోయారని ఆయన నొక్కి వక్కాణించి చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం ప్రజానీకం తమ చేతిలో ఉన్న ఓటు అనే బ్రహ్మాస్త్రాన్ని భాజపాకు వేసి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో పోటీ చేస్తున్న తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆయా నియోజకవర్గాల ఇన్చార్జులు రవికుమార్ బానియ నాయక్, దొంతి జ్వాలా కుమార్ మహిళా నాయకురాలు అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

వినోదన్న విజయానికి స్త్రీ శక్తి శపథం

-బీజేపీ మహిళా సదస్సుకు అపూర్వ స్పందన

ఖమ్మం ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):అభ్యుదయవాది, సేవా తత్పరుడు, విద్యాధికుడు అయిన ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం నియోజకవర్గ అభివృద్ధికి అత్యంత అవసరమని బీజేపీ మహిళా మోర్చా సదస్సులో వక్తలు స్పష్టంచేశారు. అయన విజయం కోసం వచ్చే 20 రోజులు ఎడతెగని కృషి చేయాలని నిశ్చయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు స్వచ్ఛందంగా ఈ సమావేశానికి తరలివచ్చారు. వినోద్ రావు క్యాంపు కార్యాలయ ఆవరణలో శనివారం సాయంత్రం జరిగిన రాష్ట్ర మహిళా మోర్చా శక్తి సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధా పాటిల్, కార్యదర్శులు విజయా రెడ్డి, నందికొండ గీతారెడ్డి తదితరులు ప్రసంగిస్తూ ఈ సారి ఖమ్మంలో కమలం ఖాయమని అన్నారు. గత ప్రభుత్వాలు 14 కోట్ల గ్యాస్ కనెక్షన్స్ మాత్రమే ఇస్తే, మోడీ జీ అధికారంలోకి వచ్చాక 41కోట్ల గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చారని శిల్పా రెడ్డి అన్నారు. అనేక పథకాలు ప్రవేశపెట్టి మహిళా లోకం అభ్యున్నతికి పాటుపడుతున్న ఘనత మోడీ జీ దని ఆమె చెప్పారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను నమ్మవద్దని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మహిళలకు పిలుపునిచ్చారు.

పార్లమెంట్ మహిళా మోర్చా కన్వీనర్ సరస్వతి, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ మాట్లాడుతూ మహిళాభ్యున్నతి విషయంలో మోడీ జీ ఘనతను యావత్ భారతం కలకాలం గుర్తు ఉంచుకుంటుందని చెప్పారు. మహిళలకు పది లక్షల ద్వాకా రుణాలు తీసుకొచ్చిన ఘనత నరేంద్రమోది గారికే దక్కుతుంది అన్నారు.

మూడు వందల ముప్పై రూపాయలతో రెండు లక్షల మహిళా జీవిత భీమా తీసుకొచ్చిన ఘనత కూడా మోడీ గారిదే అన్నారు. మహిళా మోర్చా శక్తి సమ్మేళనానికి తరలివచ్చిన వారి ఉత్సాహం చూస్తే బీజేపీ విజయం ఖాయమయ్యిందని తాండ్ర వినోద్ రావు అన్నారు. మోడీ జీ అనేక వినూత్న పథకాలు ప్రవేశపెట్టి మహిళాభ్యున్నతికి పాటుపడ్డారని అయన అన్నారు. గత పది సంవత్సరాలలో ఖమ్మం అభివృద్ధిని అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు వారంటీ లేని గ్యారంటీలు ఇచ్చాయనిచెప్పారు. ఈ సారి మీరు వేసే ఓటు ఖమ్మం అభివృద్ధి వేస్తున్న ఓటు అని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పమ్మి అనిత, జిల్లా నాయకురాలు నీలిమ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

శరపంజరం టీంకు అభినందనలు..

మెపా అధ్యక్షులు,కుటుంబ సభ్యులు..

పరకాల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): రెండు సంవత్సరాలుగా అహర్నిశలు కష్టే ఫలంగా కష్ట నష్టాలను భరించుకుంటూ,మూవీ బృందం అద్భుతంగా చేసి తెరపైకి తీసుకోవచ్చిన "శరపంజరం మూవీ"ని ప్రేక్షకులు బాగుందని కిదాభిస్తున్నారు.శరపంజరం మూవీలో గంగిరెద్దుల అబ్బాయి-జోగిని అమ్మాయి కథను ఎంచుకోవడంలోనే ఇది గ్రామ ప్రజల మధ్యన జరిగిన కథగా అనిపిస్తోంది ఈ మూవీ దృశ్య కావ్యంగా నిలిచిపోతుందని ఈ మూవీలో పాటలు,నటన,హాస్యం,బాధలు అన్నీ కలిపి నటించిన శరపంజరం మూవీ అద్భుతంగా ఉంది."నీలాల నీ కళ్ళు నను చూస్తుంటే చాలూ.. బ్రతికేస్తానమ్మో నూరేళ్ళు..అద్దాల చెక్కిళ్లు అదిరే నీ అధరాలు..అరెరరే నీ ఒళ్లే హరివిల్లు..పాటకు సంగీతం ప్రాణం పోస్తూ,సింపుల్ గా చింపేశారు మల్లిక్ ముదిరాజ్.ఈ పాట సినిమాకి హైలైట్ గా ఉంది.సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చారని,ఈ సినిమా సూపర్ హిట్ అని,ఈ మూవీలో నటించిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నామని,ఈ సినిమాను ప్రతి ఒక్కరు చూసి వారికి సపోర్ట్ గా నిలిచి ఆదరించాలని,ఈ చిత్రం యూనిట్ భవిష్యత్తులో మరెన్నో మూవీలు తీయాలని,ఈ మూవీకి అవార్డులు రావాలని కోరుకుంటున్నామని మెపా రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్,మెపా కుటుంబ సభ్యులు తెలిపారు.

జంతువుల్లో స్నేహభావం మేక ఆకలి తీర్చడంలో గేదె సహాయం

కమలాపూర్ ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) చేతిలోకి మొబైల్ ఫోన్ వచ్చిన తర్వాత బంధాలు బంధుత్వాల మధ్య దూరం పెరిగిపోతుంది మనుషుల్లో రోజురోజుకు తోటి వారికి సహాయం చేయాలన్న భావన కూడా తగ్గిపోతుంది ఎదుటివారి అవసరం తీర్చాలంటే మనకెందుకులే అనుకునే ఈ రోజుల్లో జంతువులు మాత్రం మానవులను ఆలోచింపజేసే విధంగా ఈ సంఘటన చోటుచేసుకుంది ఒక గేదె మేక ఆహారం కోసం సహాయ పడడం అందర్నీ ఆలోచింపజేస్తుంది ఈ చిత్రం కమలాపూర్ మాజీ సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి గేదెల షెడ్డులో చోటుచేసుకుంది ఈ గేద మేక స్నేహభావాన్ని వుదయం రిపోర్టర్ రాజు తన సెల్ ఫోన్ లో క్లిక్ మనిపించారు

కార్యకర్తలకు అండగా ఉంటా .

ఖమ్మం బీ ఆర్ ఎస్ పార్టీ.పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఉప్పలమ్మ వేడుకలో పాల్గొన్న నామ

ఖమ్మం ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండి, కాపాడుకుంటానని బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు రఘునాధపాలెం మండలం గణేశ్వరం గ్రామ%శీ% లో ఆదివారం యసా రామారావు గారి బంధువు గాజుల వీరయ్య ఉప్పలమ్మ పెట్టుకోగా నామ నాగేశ్వరరావు వారింటికి వెళ్లి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో మమేకం అయ్యారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి , పార్లమెంట్ కు పంపించాలని గ్రామస్తులను కోరారు.గ్రామ స్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరును కలిసి, తన గెలుపునకు పని చేయాలన్నారు. పాత మిత్రులను, శ్రేయోభిలాషులను, అభిమానులను కలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శీలంశెట్టి వీరభద్రం, యసా రామారావు, మాజీ సర్పంచ్ లు మెంటె%శీ% రామారావు, యెల్ల బాబు,ఆకుల గాంధీ, కనగంటి హన్మంతరావు, దుంప రవి, జోగు గోవర్ధన్, కొర్రా తులస్య, జోగు పుల్లయ్య,తాళ్లూరి హరీష్, పాల్వంచ రాజేష్,చీకటి రాంబాబు , సరిపూడి గోపి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 29న ఖమ్మంకు కేసీఆర్ రాక ....!

ఖమ్మం ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 29న ఖమ్మంకు రానున్నారు. రెండు రోజుల పాటు ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారు. బస్సుయాత్రలో భాగంగా ఉమ్మడి జిల్లా పర్యటన షెడ్యూల్ శనివారం విడుదలైంది. ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు తరఫున ప్రచారంలో భాగంగా జరిగే రోడ్డుషోలో పాల్గొని ఇక్కడే బస చేస్తారు. ఇక 30న తల్లాడ రోడ్డు షోలో పాల్గొని కొత్తగూడెం వెళ్లి అక్కడ రోడ్డు షోలో ప్రసంగిస్తారు.

ప్రజల్లో మార్పు వచ్చింది

కష్ట పడి పని చేద్దాం
అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం నేర్పాలి
కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
ప్రజల అజెండానే మన అజండా

వైరా ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):ఏన్కూరు లో జరిగిన ఏన్కూరు, జూలూరుపాడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ లు పాల్గొని ప్రసంగించారు.వారు మాట్లాడుతూ

ఆలవికాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను పార్లమెంట్ ఎన్నికల్లో మట్టికరిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఏన్కూరులోని కమ్మ కల్యాణ మండపంలో జరిగిన బీఆర్ ఎస్ పార్టీ ఏన్కూరు, జూలూరుపాడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. కాంగ్రెస్ మోసం గ్రహించిన ప్రజలు పొరపాటు చేశామని గ్రహించి, పార్లమెంట్ ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజల ఆలోచన లో మార్పు వచ్చిందని, వారితో మమేకమై బూత్ స్థాయిలో కష్ట పడి పని చేస్తే మనదే విజయమన్నారు. ఏదో చేస్తారనే ఆశతోనే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి ఓటు వేసి, కష్టాలపాలయ్యారని చెప్పారు. అన్ని వర్గాలు, కులాల ను మోసం చేసిన కాంగ్రెస్ ను ఓడించాలన్నారు.అంబేద్కర్ జయంతి నాడు ఆయన విగ్రహానికి కనీసం పూల దండ కూడా వేయకుండా అవమానించిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడిస్తేనే కనువిప్పు కలుగుతుందని తెలిపారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు బీఆర్ ఎస్ వైపే ఉన్నారని, తనను గెలిపిస్తే ఐదేళ్లు అండగా ఉండి, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. ఎంపీ గా జిల్లాకు ఎంతో అభివృద్ధి చేశానని, రూ.8వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. కేంద్రం మెడలు వంచి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకొనేలా చేసిన ఘనత బీఆర్ ఎస్ పార్టీ ఎంపీలదన్నారు. బీఆర్ ఎస్ ఎంపీలు గెలిస్తేనే తెలంగాణా ప్రయోజనాలు నెరవేరుతాయని అన్నారు.పార్లమెంట్ కు అత్యధిక శాతం. రోజులు హాజరై, ఎక్కువ ప్రశ్నలు అడిగిన రికార్డ్ తనదని నామ పేర్కొన్నారు.

పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ తెలంగాణా ప్రయోజనాలు, హక్కులు కాపాడాలంటే నామ నాగేశ్వరరావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రం లో 8 పార్లమెంట్ స్థానాలను బీఆర్ ఎస్ పార్టీ గెలవబోతుందని, మరో 4 స్థానాల్లో గట్టి పోటీ ఇస్తుందని తెలిపారు. ప్రజల ఎజెండానే మన ఎజెండాగా చేసుకుని, ఎన్నికల్లో నామ విజయం కోసం దూసుకుపోవాలన్నారు. కాంగ్రెస్ మోసం వల్ల పునరాలోచనలో ఉన్న ప్రజల్ని చైతన్య పర్చాలన్నారు. 10 ఏళ్ళు కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి తో సుభిక్ష రాష్ట్రంగా చేస్తే కాంగ్రెస్ వచ్చి సంక్షోభంలోకి నెట్టిందని చెప్పారు. ఇప్పుడు ప్రజలకు, కాంగ్రెస్ మధ్య లింక్ తెగిపోయిందని, ప్రజలతో మమేకమై, బీఆర్ ఎస్ విజయానికి సమైఖ్య %శీ% గా పని చేయాలన్నారు.420 హామీలతో ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని మధు పిలుపునిచ్చారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా కష్టపడి నామ నాగేశ్వరరావు విజయానికి కృషి చేయాలని అన్నారు. నామ 2 లక్షల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ కు కర్రు కాసి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. స్తబ్దత గా ఉన్న ప్రజలతో కలిసి ముందుకు దూసుకుపోవాలన్నారు కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టు, కొమ్మలని, వారిని కాపాడుకుంటామని చెప్పారు.నామ కష్టజీవని, నామ గెలిస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని వద్దిరాజు తెలిపారు.

పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి , మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ అభివృద్ధి లో దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్న రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టి, కరువుకు కారణమైన కాంగ్రెస్ ను ఓడించాలన్నారు.

పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి బాణోత్ మదన్ లాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూలూరుపాడు జెట్పీటీసీ భూక్యా కళావతి , పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, రైతు నాయకులు యదళ్ళపల్లి వీరభద్రం, పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, ఏన్కూరు జెట్పీటీసీ బాదావత్ బుజ్జి, ఎంపీటీసీలు వాసిరెడ్డి మోహనరావు, బాణోత్ సరోజిని, మండల నాయకులు ఇంజం పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు, యాంద్రాతి మోహన్ రావు, పొన్నం హరిక్రిష్ణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణల వెంకటేశ్వరరావు , మోరం పూడి ప్రసాద్, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి, కృష్ణ ప్రసాద్ పాటు వివిధ గ్రామాల నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలి

కొండపాక/వుదయం:
మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కందూరి ఐలయ్య అన్నారు. ఆదివారం కొండపాక మండలంలోని దుద్దెడ విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నీలం మధు వార్డు సభ్యులు ప్రస్థానం నుంచి ఎంపీ అభ్యర్థి స్థాయికి కష్టపడి ఎదిగారన్నారు.నీలం మధు ఎన్నో సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు చేశారన్నారు.బిఆర్ఎస్ బిజెపి కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేసి ఓట్లను దండుకోవాలని చూస్తుందన్నారు. నీలం మధు మెదక్ కాంగ్రెస్ ఎంపీగా గెలవడం ఖాయం అన్నారు.
అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు సంక్షేమ పథకాలలో ఇప్పటికే ఐదు సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో సేవాదళ్ సీనియర్ నాయకురాలు ఆండాలు,నాయకులు వెంకటేష్ యాదవ్,శంకర్ గౌడ్,ప్రవీణ్,పబ్బాజు రాజయ్య,శంకర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ.

పరకాల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి కుమారుడి వివాహ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ , మరియుఈ కార్యక్రమం లో పరకాల కౌన్సిలర్స్ ఒంటేరు సారయ్య, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, మాజీ కౌన్సిలర్ బండారి కృష్ణ, పిఎసిఎస్ పరకాల మాజీ డైరెక్టర్ బండి శ్రీధర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్ష స్వాములకు పండ్ల పంపిణీ...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 17వ వార్డులో గల అతి పురాతనమైన శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో హనుమాన్ దీక్ష స్వాములకు 17వ వార్డు మాజీ కౌన్సిలర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు సోగ్రాభి హనుమాన్ దీక్ష స్వాములకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు విచ్చేసి హనుమాన్ దీక్ష స్వాములకు ఆయన చేతుల మీదుగా పండ్ల పంపిణీ చేశారు అనంతరం జువాడి కృష్ణారావు మాట్లాడుతూ రంజాన్ మాసంలో హిందూ మతస్తులు ముస్లిం ఇఫ్తార్ ఇందులో పాల్గొనడం హనుమాన్ దీక్షలో ఉన్న స్వాములకు ముస్లిం మతస్తులు అల్పాహారాలు పండ్లు పంపిణీ చేసే సంప్రదాయం మన భారతదేశ సాంస్కృతి గొప్పదనం అని ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు గతంలో కూడా ఈ వార్డులో హిందూ ముస్లింలు అన్ని కార్యక్రమాలు కలిసిమెలిసి చేసుకున్నారని ఈ సాంప్రదాయం ఇలాగే కొనసాగాలని ఇదే నెలలో 17వ వార్డు ముస్లిం సోదరులు రంజాన్ ఉపవాస దీక్షలు చేసిన వారికి ఇఫ్తార్ ఇచ్చిన సోగ్రాభి ఆదివారము అనుమానిక్షా స్వాములకు పనులు పంపిణీ చేసిన సోగ్రాభిని అభినందించి జువ్వాడి కృష్ణారావు అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ను 15వ వార్డు మాజీ కౌన్సిలర్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అక్బర్ మహాదేవ స్వామి ఆలయ చైర్మన్ నరేష్ గౌతమ్ సుధీర్ జక్రియ పైసల్ హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

లోక్ సభ ఎన్నికల పై రిటర్నింగ్ అధికారులతో , జిల్లా కలెక్టర్ సమీక్ష

ఖమ్మం, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సహాయ రిటర్నింగ్ అధికారులతో లోకసభ సాధారణ ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. మొదటి ర్యా%శీ%డమైజేషన్ తదుపరి ఇవిఎం యంత్రాలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూం లకు తరలించినట్లు ఆయన అన్నారు. మే, 3, 4 తేదీల్లో ఇవిఎం ల రెండో ర్యా%శీ%డమైజేషన్, కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందుకై కమీషనింగ్ కొరకు స్ట్రాంగ్ రూం కు దగ్గర్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కమీషనింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియపై అభ్యర్థులకు సమాచారం ఇచ్చి, వారి సమక్షంలో చేపట్టాలన్నారు. ఇవిఎం ల రవాణాలో హమాలీలకు అసెంబ్లీ సెగ్మెంట్ తెలిసే విధంగా టీ షర్టులపై స్టిక్కర్లు వేయించాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీని ఈ నెల 25 నుండి చేపట్టాలన్నారు. ఇంటింటికి పంపిణీ చేయాలని, బల్క్ పంపిణీ చేయరాదని ఆయన తెలిపారు. ఓటర్ స్లిప్పుల పంపిణీలో సెక్టార్ అధికారులు పూర్తిగా భాగస్వామ్యం అయి, పంపిణీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఓటర్ స్లిప్పులతో పాటు ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్, ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించాలని, సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని ఆయన అన్నారు. పోలింగ్ తేదీ, సమయం తెలియజేస్తూ, పోలింగ్ స్టేషన్ లకు వచ్చేలా ఓటర్లకు ఆహ్వానం పలకాలన్నారు. సెక్టార్ అధికారులకు వాహనాల ఏర్పాటుచేసినట్లు, అట్టి వాహనాలు సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రారంభించి, సెక్టార్ అధికారులకు అప్పగించాలన్నారు. బూత్ లెవల్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. రెండు రోజుల్లో జిల్లాకు ఎపిక్ కార్డులు వస్తాయని, మరో రెండు రోజుల్లో ఎపిక్ కార్డుల బట్వాడా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే, 3 నుండి హోం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఇందుకై సరిపోను టీముల ఏర్పాటు చేయాలన్నారు. హోం ఓటింగ్ టీములకు శిక్షణ ఇవ్వాలన్నారు. పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ మే, 3న ప్రారంభం అవుతున్నందున, దీనికి ముందు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రోజువారి హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ భద్రపర్చుటకు, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం ను తెరవడం, మూయడం చేసు సందర్భంలో అభ్యర్థులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో తెరవడం, మూయడం చేయాలన్నారు. వివిప్టి టీములని క్రియాశీలం చేయాలన్నారు. అనుభవజ్ఞులైన వీడియోగ్రాఫర్ లను వివిప్టి టీములలో వినియోగించాలన్నారు. మేజర్ సభలు, కార్యక్రమాల్లో సహాయ వ్యయ పరిశీలకులు హాజరయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి, కనీస మౌళిక ససుపాయాలకల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో మంజూరు పనులు ఈ నెల 23 లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే నెల 1,2, 6,7 తేదీల్లో పోలింగ్ శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్రీయాశీలకంగా వుంటూ, షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి) సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం మద్దూరు మండలంలో పరిశీలించారు. నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో కార్యకర్తల మీటింగ్, తిమ్మరెడ్డి పల్లిలో బావోజి జాతరకు సిఎం రేవంత్ రెడ్డి 23వ తేదీన రానున్న సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, మద్దూర్ టౌన్ లోని గ్రీన్ పాలెస్ ఫంక్షన్ హాల్ ని, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి భారీ కేడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం తిమ్మారెడ్డి పల్లిలోని భావోజీ జాతర గిరిజనుల ఆధ్యాత్మిక గురువు శ్రీ లోకమాసందు దేవాలయానికి వెళ్లి దర్శన అనంతరం బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం చుట్టూ బరికెట్స్ ఏర్పాటు చేయాలని, విఐపి వచ్చే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబంధులు లేకుండా డైవర్షన్ చేయాలని సూచించారు. విఐపి కాన్వాయ్ మద్దూరు నుండి బావోజి జాతర వరకు రోడ్డు బందోబస్తు, పార్కింగ్ డైవర్షన్ విషయాలపై పోలీసు అధికారులకు భద్రత పరమైన సూచనలు ఇచ్చారు.జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, దొంగతనాల నివారణ గురించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జేబుదొంగతనలు నివారణకు మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు డీఎస్పీ ఎన్ లింగయ్య, సీఐలు సోమ నర్సయ్య, ఎస్సైలు రామ్ లాల్, నరేష్, ఎస్ బి ఎస్ఐ వెంకట్ రాములు, ఆలయ ఈఓ పూజారులు,
తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నస్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అనుబంధ గ్రామమైన ఎకిన్ పూర్ లో ఆదివారం శ్రీ మల్లన్న స్వామి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ జాతర మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడ కృష్ణారావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జువ్వాడ కృష్ణారావు పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మల్లికార్జున స్వామిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలెటి మహిపాల్ రెడ్డి నాయకులు మ్యాకల నర్సయ్య స్థానిక మాజీ సర్పంచ్ ఉరుమడ్ల వెంకటి బన్న రాజేష్ లక్ష్మణ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

ఖానాపురం ,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామ మాజీ సర్పంచి కాస ప్రవీణ్ కుమార్ మంజుల దంపతుల కుమార్తె వివాహానికి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న దంపతులు హాజరై నూతన వధూవరులు హరిప్రియనిగరిశులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ధర్మరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు ఎలికట్టే రమేష్ గౌడ్ విజయ దంపతుల కుమారుడి వివాహానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది హాజరై నూతన వధూవరులు సృజనగౌతమ్ గౌడ్ లపై అక్షింతలు వేసే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, జడ్పిటిసి బత్తిని స్వప్నశ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మండల ప్రచార కార్యదర్శి పోతరాజు కర్ణాకర్, సొసైటీ డైరెక్టర్ బుద్దే తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు మేకల కుమారస్వామి, ఎస్కే యాకూబ్ పాషా, నాయకులు మేడి సమ్మయ్య, వెన్ను సమ్మయ్య, కత్తల వెంకటేశ్వర్ రావు, వెన్ను పూర్ణచందర్, నడిపెల్లి రాజేశ్వర్ రావు, గుడిపూడి నాగేశ్వర్ రావు, ముద్దుంగుల సంపత్, చీర లింగయ్య, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ చిట్నేని రఘు ను పరామర్శించిన ఖుతుబోద్దీన్ పాషా

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) నిత్య సాయి ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రఘు తండ్రి చిట్నేని కిషన్ రావు ఇటీవల స్వర్గస్తులయ్యారు ఆదివారం మెట్పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లర్ ఏ ఇస్లామియా కమిటీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా ఉపాధ్యక్షులు మీర్జా ఫరూక్ అలీ బేగ్ లు డాక్టర్ రఘును పరామర్శించి ఓదార్చారు ఈ పరామర్శలో ఖుతుబోద్దీన్ పాషా తో పాటు మీర్జా ఫరూక్ అలీ బేగ్ ముస్లిం నాయకులు పాల్గొన్నారు

పేకాట స్థావరంపై దాడి 18 మంది అరెస్ట్...

1,51 వేల రూపాయల నగదు 18 సెల్ ఫోన్లు 5 బైకుల స్వాధీనం...

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు తనిఖీ నిర్వహించిన సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ 18 మంది పేకాటరాయలను అరెస్టు చేసి 1,51,000 నగదు 18 సెల్ ఫోన్లు ఐదు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు

అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించాలి...

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర ఇన్చార్జిలో ముఖ్య కార్యకర్తల సమావేశం కోరుట్ల పట్టణ ఎన్నికల ఇన్చార్జ్ వడ్డేపల్లి శ్రీనివాస్ బిజెపి కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ అన్న ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశంలో వడ్డేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క నాయకత్వాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించాలని మార్గం నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ కౌన్సిలర్లు మాడవేణి నరేష్ పెండం గణేష్ జిల్లా అధికార ప్రతినిధులు తిరుమల వాసు కస్తూరి లక్ష్మీనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్ సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్ బిజెపి జిల్లా కార్యదర్శి సాగిడే మహేష్ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్ ఇట్యాల నవీన్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ శక్తి కేంద్ర ఇన్చార్జిలో చిరుమళ్ళ ధనుంజయ్ మాసం ప్రసాద్ ముల్క ఆంజనేయులు రాగం శెట్టి సాయి కృష్ణ గుద్దేటి రాజేందర్ ఎర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

రాధాకృష్ణుల కళ్యాణంలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో శ్రీసత్యానంద మహర్షి ఆశ్రమంలో ఆదివారం జరిగిన రాధాకృష్ణుల కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కృషి పాడి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి మ్యాకల నర్సయ్య ఎంపీటీసీ సభ్యురాలు వనిత సంజీవరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బండ్ల సరోజన మాజీ కేడీసీసీ డైరెక్టర్ నగునూరి గంగాధర్ గౌడ్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు.

పరకాల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి కుమారుడు విలోక్ రెడ్డి అనూష వివాహ మహోత్సవ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు.

24న జరిగే చేనేని భీమయ్య 36వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

కాసిపేట ఏప్రిల్ 21 (వుదయం విలేకరి) చేనేని భీమయ్య 36వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మద్దిమడ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈనెల 24 వ తేదీన మద్దిమడ గ్రామంలో చేనేని భీమయ్య 36వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మండలంలోని అన్ని కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు అధిక మొత్తంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కమిటీ నాయకులు కోరారు ఈ సమావేశంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మి స్థానిక మద్దిమడ మాజీ సర్పంచ్ ఆడ జంగు ,ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల భాపన్న , గ్రామ పెద్ద మనిషి రొడ్డ రమేష్ తుడుందెబ్బ కాసిపేట మండల అధ్యక్షులు సంద్రా భుమన్న ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం కాసిపేట మండల అధ్యక్షులు బద్ది శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు బీమిని మహేందర్ , సాంస్కృతిక కార్యదర్శి రెడ్డి లక్ష్మణ్ పాల్గొన్నారు

హనుమాన్ దేవాలయంలో ప్రారంభమైన జయంతోత్సవ వేడుకలు...

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో తేదీ 21 4 2024 నుండి 23 4 2024 మంగళవారం వరకు జరుగు శ్రీ ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఉదయం 8 గంటల 45 నిమిషాలకు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు 10 గంటల 45 నిమిషాలకు యజ్ఞం నిర్వహించబడింది అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు ఇట్టి కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్ శ్రీధర్ శ్రీకాంత్ ల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజి రాజయ్య అన్న నరేష్ ముదిగొండ మనోజ్ అర్పణ పెల్లి రాములు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరుల ను ఆశీర్వదించిన మాజీ ఎం.ఎల్.ఏ.

కోమురం భీమ్ అసిఫాబాద్,,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): పెంచికల్ పేట్ మండలంలోని కొండపల్లి లో పలు వివాహ కార్యాలకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ,ఎం.ఎల్.ఏ .కోనేరు.కొనప్ప, ఆయన వెంట, మాజీ సర్పంచ్, ఉపాసి.సంజీవ్, జాజిమొగ్గ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ఓటింగ్ అవగాహన...

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచనల మేరకు కోరుట్ల డివిజన్ కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో సీనియర్ సిటీజేన్లకు పెన్షనర్లకు ఆదివారం ఓటింగ్ అవగాహన కల్పించారు ఈసందర్భంగా సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుల హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా 85 ఏళ్ళు నిండిన వయోధికులకు 40 శాతం పై బడిన అంగవైకల్యం ఉన్న వారికి ఇంటి నుంచే ఓటింగ్ సౌకర్యం ఉందని ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకొని 100 శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఇంటి నుంచే ఓటు కార్యక్రమంను తగు సౌకర్యాలు కల్పించి పకడ్బందీగా అమలు చేసిన విషయాన్ని వివరించారు 100 శాతం ఓటింగ్ చేయాలని ఎలాంటి ప్రలోభాలు లేకుండా భయం లేకుండా భేద భావం లేకుండా ఓటు వేయాలని ఓటు అనేది ఓటర్ వజ్రాయుధమని ఓటు విలువను గుర్తించుకొని ప్రతి ఒక్కరు ఓటు వేసేట్లు తమ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని సీనియర్ సిటీజేన్స్ పెన్షనర్ల డివిజన్ల మండల గ్రామాల ప్రతినిధులకు సూచనలు చేశారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చేసిన సీనియర్ సిటీజేన్లను పెన్షనర్లను హరి ఆశోక్ కుమార్ సన్మానించారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దిన్ కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ రాజయ్య లక్ష్మీకాంతం అల్లూరి బాపురెడ్డి గంగారాం శనిగారపు చిన్న మల్కయ్య గోపం శ్రీరాములు కోరుట్ల కథలాపూర్ మేడి పల్లి మండలాల సీనియర్ సిటీజేన్స్ పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు

దివ్యాంగుల జంటను ఆశీర్వదించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు అన్నారు ఆదివారం కోరుట్ల నియోజకవర్గం లోని బండలింగాపూర్ గ్రామంలో ఇద్దరు మూగవారైన స్వాతి క్యాతం వెంకట్ రెడ్డి ల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందించడానికి ప్రత్యేక పథకాలు తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు ఆ పథకాలని కోరుట్ల నియోజకవర్గంలోని దివ్యాంగులందరికీ కూడా అందే విధంగా తాము కృషి చేస్తామన్నారు ఈ వివాహ వేడుకల్లో వధూవరుడు అయినటువంటి వెంకట్ రెడ్డి స్వాతిల స్నేహితులు 200 మంది దివ్యాంగులు హాజరు కావడం విశేషంగా చెప్పవచ్చు ఈ కార్యక్రమంలో మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీపి రెడ్డి అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచులు జంగా గంగాస్వామి రాజారెడ్డి అజయ్ తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంబించిన కడియం కావ్య..!

హనుమకొండ, ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి) : హనుమకొండ జిల్లా కాంగ్రెస్ భవన్ వద్ద కాంగ్రెస్ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంబించిన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టిపీసీసీ కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి ప్రకారం ప్రచార రథ%శీ%తో తమ ప్రచారాన్ని ఉధృతం చేస్తామని, సంక్షేమ పథకాలతో పాటు, మేనిఫెస్టోను ఇంటింటికీ చెరవేస్తామని అన్నారు.

మెదక్ ఎంపీ నీలం మదను భారీ మెజార్టీతో గెలిపించాలి

కుకునూర్ పల్లి 21ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):మెదక్ ఎంపీ నీలం మదను భారీ మెజార్టీతో గెలిపించాలి బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య బడవు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ స్థానాన్ని ఒక బీసీ అభ్యర్థిగా ప్రకటించి అదే టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ అగ్ర కులాలకు బీఫాంలో కేటాయించింది కాబట్టి మన మెదక్ పార్లమెంట్ స్థానంలో ఉన్న బహుజనులమంతా ఏకమై నీల మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి నిన్న నిజామాబాద్ రోడ్షోలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 11 డబుల్ బెడ్ రూమ్ లను పనులు పూర్తి అయినా ఇంకా పేదలకు ఇండ్లను కేటాయిస్తలేరు అని కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారు అని వాక్యానించారు పేదలకు ఇండ్లు పంచకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధం అంటున్నాడు అయ్యా శ్రీనివాస్ రెడ్డి గారు టిఆర్ఎస్ పార్టీ చేస్తే సంసారం కాంగ్రెస్ పార్టీ చేస్తే వ్యభిచారమా మన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలో కొండపాక మరియు విశ్వనాథ్ పల్లి డబుల్ బెడ్ రూములు పూర్తయి నాలుగు సంవత్సరాలు అయినా గాని పేదలకు ఇండ్లు కేటాయించలే మరి అప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నది కదా అప్పుడు టిఆర్ఎస్ నాయకులు అడ్డుపడ్డ మాట వాస్తవమే అని ఒప్పుకున్నట్టే కదా అయినా అర్హులను పక్కనపెట్టి అనరులకు కేటాయించారు. ప్రాణ త్యాగానికి సిద్ధమే అంటున్నారు కదా మరి టిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామపంచాయతీలు కేటాయించిన నిధులను కంటి వెలుగు అని మునుగోడు ఎన్నికలని హుజురాబాద్ ఎన్నికలని అక్కడ మళ్లించిన మాట వాస్తవం కాదా నిధులను సర్పంచులకు ఇబ్బందులు చేసిన మాట వాస్తవం కదా మరప్పుడు ప్రాణత్యాగానికి సిద్ధమే ఎందుకు లేవు ఇకపోతే మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి గారు ఆయన కొంతమంది అనుచరులను వీడియోలను క్రియేట్ చేస్తున్నాడు తప్పుడు వీడియోలను చేర్యాల మండలం కడవేరుగులో ఆయన సొంత డబ్బులతో ఇల్లు కట్టించాలని ఆయన గెలిపించుకోవాలని పాపం వాళ్ళ తెలియని వాళ్ళతో వీడియో క్రియేట్ చేస్తున్నారు

ఆయన కలెక్టర్ హోదాలో ప్రభుత్వ సొమ్మును ఎవరైనా పూర్తిగా నిరుపేద ఉండి ఇల్లు లేకపోతే ఆ ప్రభుత్వ నిధులతో ఇల్లు నిర్మించుకోవడానికి ఆయనకు ఆ పవర్ ఉంటది ఆ పవర్ తో ఆ ఇల్లు నిర్మిస్తే ఆయన సొంత డబ్బులు పెట్టుకుని నిర్మించినట్టు వీడియోలు క్రియేట్ చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు ఆ ఇల్లును ఆయన సొంత డబ్బులతో నిర్మించిన అని ఒక ప్రెస్ మీట్ పెట్టి చెప్పమనండి వెంకటరామిరెడ్డి గారిని తప్పుడు మాటలు చెప్పి పబ్బం కడుపుని గెలవాలని చూస్తున్నారు కానీ ప్రజలందరూ గమనిస్తూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారు అతి త్వరలో ఇది గుర్తుంచుకోవెల్లి బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు అండాలమ్మ కుకునూరుపల్లి మండల యూత్ అధ్యక్షులు రాగం వెంకట్ రాయవరం గ్రామ అధ్యక్షులు దుద్దెడ సీనియర్ నాయకులు రాజయ్య కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ....

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన ఎకిన్ పూర్ లోగల శ్రీకేతమ్మ మేడలమ్మ సహిత మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో భాగంగా భక్తులకు ఫ్రీడమ్ బాయ్స్ యూత్ (శాలివాహన) ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఈ మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది అన్నారు అలాగే గతంలో కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అనాథ వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని ఇకముందు కూడా మా ఫ్రీడమ్ బాయ్స్ యూత్ ఆద్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులందరు పాల్గొన్నారు

విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

యాదాద్రి భువనగిరి / రాజాపేట ,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): రాజపేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన రైతు ఎల్మ రామచంద్రం కు చెందిన పాడి గేదే విద్యుదాఘాతానికి గురై ఆదివారం మృతి చెందింది. వ్యవసాయ భాయి వద్ద ట్రాన్స్ఫార్మర్ సమీపంలో మేత మేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. పాడి గేద మృతితో రైతు కుటుంబం వీదిన పడినట్లు అయింది. పాడి గేదే పాలతో కుటుంబ పోషణ జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సుమారు 40 వేల రూపాయల విలువైన గేద మృతి చెందినట్లు వారు చెప్పారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన వరికెల.

పరకాల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): పరకాల లోని మహా దేవ్ ఫంక్షన్ హాల్ లో రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ బామ్మర్ది లడే రమేష్– రజిత గార్ల కుమార్తె శాలిని మిశ్రా వినయ్ గార్ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను లితెలంగాణ రాష్ట్ర రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితో చౌల రామారావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహావీర్ జైన్ జయంతి వేడుకలు సందర్భంగా సీట్లు పంపిణీ చేశారు కాలా సుశీల్ కుమార్ జైన్

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ / ,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): డోర్నకల్ జైన్ మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో జైన్ మతస్తులు ఆరాధ్య దైవమైన మహావీర్ జైన్ భగవాన్ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ప్రత్యేకంగా ప్రజలకు లడ్డు సీట్లు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాలా సుమేర్ జైన్ ప్రముఖ వ్యాపారవేత్త కాలా మనోజ్ కుమార్ జైన్ ఆనంద్ కుమార్ జైన్ ఆకాష్ కుమార్ జైన్ అక్షయ్ జైన్ ఉజ్వల్ జైన్ బాదల్ జైన్ అనిష్ కుమార్ జైన్ సర్వయా గోపీచంద్ రవి ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు

కెఎస్ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు...

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ జాయింట్ సెక్రటరీ గుండు దుర్గా ప్రసాద్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బచ్చలకూరి వీరయ్య తో కలిసి ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1లోని శ్రీ వరసిద్ధి వినాయక రజక సంఘం కుటుంబ సభ్యులందరూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం ఎంతో పరితపిస్తున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ కొరకు కలిసి కట్టుగా పని చేయాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి, అప్పారావు, శ్రీనివాసులు, అడ్డాల అప్పారావు, వెంకన్న, అడవి వెంకన్న, సూరిబాబు, సురేష్, తదితరులు పార్టీలో

వైసీపీకి భారీ షాక్....

- సైకిల్ చెంతకు వైసీపీ బడా నాయకులు.
- పులివర్తి నాని" గెలుపుకు కృషి, గెలిపిస్తామని హామీ.

తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి): నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి భారీ షాక్ తగిలింది. తిరుపతి రూరల్ మండలంలోని వైసీపీ సీనియర్ నేతలు, ప్రముఖులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. వైసీపీ సీనియర్ నాయకులు రమణ, చంద్రగిరి మాజీ జెడ్పీటీసీ సరిత రమణమూర్తి, తిరుపతి రూరల్ మండలం మార్కెట్ యార్డు చైర్మన్ వీరవల్లి గణపతి నాయుడు, శ్రీనివాసపురం వైస్ సర్పంచ్ బి.సునీల్, యువకులు శ్రీకాంత్, జనార్ధన్, భరత్, శ్రీను, సీనియర్ నేత వెంకట్ వేముల, ప్రసాద్ లు, పుదిపట్ల కు చెందిన రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ సర్పంచ్ బడి సుధాయాదవ్, మల్లంగుట పంచాయితీకి చెందిన వైసీపీ సింగిల్ విండో డైరెక్టర్ మునికృష్ణా రెడ్డి, సాయినగర్, పుదిపట్ల ఎంపీటీసీ లు పూతలపట్టు వినోద్ కుమార్, మణ్యం శ్రీకాంత్, పుదిపట్ల వైస్ సర్పంచ్ మునిరత్నం నాయుడు, వైసీపీ సీనియర్ నేత ఎస్. ధనంజయ రెడ్డి, మల్లంగుట మాజీ సర్పంచ్ దిలీప్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జల్లా నాగార్జున యాదవ్, అమీర్ ఖాన్, నరేంద్ర, తేజ, సాయి ఆదివారం చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో ఉండవల్లిలోని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబపాలన, ఒంటెద్దు పోకడలతో విసిగివేసారి టీడీపీలో చేరుతున్నామని వారు అంటున్నారు. పార్టీ జెండా మోసినవారికి ప్రాధాన్యం, గుర్తింపు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు లోలోన కుమిలిపోతున్నారు. అందరూ పులివర్తి నాని గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ జెండాను చంద్రగిరి కోటపై రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మహిళలను కించపరిస్తే పుట్టగతులు ఉండవు

నారాయణపేట జిల్లా ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి)మహిళను కించ పరిస్తే పుట్టగతులు ఉండవని ఇది చరిత్ర తెలిపిన సత్యమని

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి నోరు అదుపులో పెట్టు కోవాలని బిజెపి నారాయణపేట జిల్లా కార్యదర్శి బి.సుజాత కృష్ణ,పట్టణ మహిళా మోర్చ అధ్యక్షురాలు అపిరెడ్డి పల్లి నర్సమ్మ రాము హెచ్చరించారు.వంశీ చందర్ రెడ్డి వాడిన పదాలు జుగుప్సాకరంగా ఉన్నాయని అతనికి మహిళలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.బిజెపి అభ్యర్థి డి.కే.అరుణను దొరసాని గర్విష్టి అని వ్యక్తిగతంగా నిందించడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు.కింది స్థాయి నుంచి వచ్చానని చెప్పుకుంటున్న వంశీ చందర్ మహిళల గురించి మాట్లాడే తీరు ఇదేనా అని ప్రశ్నించారు.అరుణమ్మ పార్టీలు మార్చి వచ్చిందని అంటున్న వంశీ చందర్ మి సిఎం రేవంత్ ఎన్ని పార్టీలు మారలేదని,మాజీ ఎంపి.జితేందర్ మారని పార్టీ అంటూ ఉందా అని ప్రశ్నించారు.గురువింద తన నలుపు ఎరగదన్నట్లు వంశీ చందర్ వ్యవహారం ఉందన్నారు.నోరు అదుపులో పెట్టుకోక పోతే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఆరుణమ్మ కోడలు నర్సిరెడ్డి మనవరాలు ఎమ్మెల్యే పర్ణికమ్మ ముందే అవమానకరంగా మాట్లాడిన పర్ణికమ్మ లో చలనం లేకపోవడం శోచనీయమని అన్నారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే రాజీనామా చేసి వంశీ చందర్ కు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా నాయకులు

సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ సేవ దళ్ అధ్యక్షునిగా వెల్ది రమేష్

రాజన్న సిరిసిల్ల జిల్లా 21ఏప్రిల్ 2024(వుదయం ప్రతినిధి) హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సమావేశంలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సెక్రటరీ మరియు మెదక్ పార్లమెంట్ ఇంచార్జి మరియు కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మధు బాబు రాజన్న సిరిసిల్ల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మోర రాజు ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షునిగా వెల్ది రమేష్ ను నియమించడం జరిగింది సిరిసిల్ల నియోజకవర్గానికి గుడ్ల శ్రీనివాస్ ను నియమించడం జరిగిందని ఇందుకు సహకరించిన వేములవాడ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్న సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ లకు వెల్ది రమేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను మాకు అప్పజెప్పినందుకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు ముందుండి పార్టీ ప్రతిష్టకు తోడ్పడుతామన అన్నారు.

ఉచిత వైద్య శిబిరం

లక్షెట్టిపేట ఏప్రిల్ 21:(వుదయం విలేకరి): మున్సిపాలిటీ లోని నీరజ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆదివారం స్థానిక సిఎస్ఐ చర్చ్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఎండి. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హరీష్ కుమార్ మాట్లాడుతూ..... ఈ వేసవి కాలంలో తరచుగా నీళ్లు తాగకపోతే డిహైడ్రేషన్ గురై ప్రమాదం బారిన పడే అవకాశం ఉన్నది కావున అందరూ తగినంత నీటిని తీసుకోవాలన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. డెంగ్యూ, మలేరియా,టైఫైయిడ్ వంటి రోగాలు ప్రబలకుండా ఉండాలంటే పరిసరాలు నీటి గుంతలు లేకుండా చూసుకోవాలని అన్నారు. దోమల వల్ల వివిధ రకాల వ్యాధుల బారిన పడడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎండి. పిడియాట్రిక్ డాక్టర్ గౌరీశెట్టి శ్రావ్య మాట్లాడుతూ..... ప్రజలందరూ ఈ వేసవి లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల చిన్నపిల్లలను ఎండలో తిరుగుతూ డిహైడ్రేషన్ కి గురవుతారు కావున సాధ్యమైనంత వరకు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఎండ తీవ్రతకి జ్వరం, వాంతులు రకాల సమస్యలతో బాధపడుతుంటే వెంటనే హాస్పిటల్ కి వెళ్లి సరైన వైద్యాన్ని పొందాలని అన్నారు. పిల్లలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో ఆనారోగ్యం బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ భాస్కర్ రెడ్డి ,సతీష్ రెడ్డి, రాజు, భూమన్న, నర్సింలు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు సన్మానించిన ముధోల్ విలేకరులు

ముధోల్, ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి): రాష్ట్ర మంత్రి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి దనసరి సీతక్క పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో భాగంగా బాసర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ముధోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర మంత్రికి ముధోల్ మండల విలేకరుల సంఘం అధ్యక్షులు చాతరాజు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరులందరూ సీతక్కను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అతి త్వరలో పరిష్కరిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా విలేకరులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తానని ఆమె సభాముఖంగా అన్నారు. ఈ సందర్భంగా మండల విలేకరుల సంఘం అధ్యక్షులు రాష్ట్ర మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేకరులు ఆకుల మురళి గౌడ్, పవన్, నాగేష్, రాహుల్, సునీల్, విజయకుమార్, మల్లేష్ పాంచాల నగేష్ ,శరత్, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

భీఫామ్ అందుకున్న "పులివర్తి నాని.

- చంద్రగిరి గెలుపును కానుకగా ఇస్తామని హామీ.

తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని బీఫామ్ ను అందుకున్నారు. విజయవాడలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పులివర్తి నాని బీఫామ్ ను అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. అందరి సహకారం, సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో చంద్రగిరి కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. 20 ఏళ్లు కల సాకారం చేసి, గెలుపును కానుకగా ఇస్తామని పులివర్తి నాని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ కార్యాలయన్ని ప్రారంభించిన పట్నం సునీత మహేందర్ రెడ్డి...

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకర్గం గాజులారామారం పరిధిలోని దేవేందర్ నగర్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ ఆఫీస్ ను మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, మహిళా నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లక్ష్మి, జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్ముని శ్రావణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు ఎండీ. లాయక్, 130వ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఆరిఫ్ భాయ్, రషీద్ బేగ్, రెహానా బేగం, శ్రీలత, ఫరహీన్, గఫ్ఫార్, రహీం, కలీం, అజయ్, అనిల్ రెడ్డి, అజీమ్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ సేవ దళ్ మెంబెర్స్, మైనారిటీ లీడర్స, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్త దానం ప్రాణదానం కోరుట్ల సేవాదల్

కోరుట్ల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కర్న కవిత అనే మహిళకు రక్తం అవసరం అవ్వగా కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ మొలుమురి అలేఖ్య రాజా మురళి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన కోరుట్ల సేవాదల్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు కాంగ్రెస్ పార్టీ యూత్ సీనియర్ నాయకుడు తునికి సాయికి విషయం తెలుపగా సాయి 8వ సారి తన రక్తాన్ని దానం చేయడం జరిగింది ఈ సందర్భంగా రక్తదానం చేసిన తునికి సాయి ని వైద్యులు హాస్పిటల్ సిబ్బంది రోగి బంధువులు తదితరులు అభినందించారు

సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు...

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21,(వుదయం ప్రతినిధి),మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని వారి నివాసంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు, మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,
చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, తలారి సాయి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, మహేందర్, సురేంద్ర కుమార్ యాదవ్, వెంకటేష్, గోల్కొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన గిరిజన నాయకుడు

ఖానాపూర్,ఏప్రిల్ 21(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామపంచాయతీకి చెందిన గిరిజన నాయకుడు లకావత్ సక్రు నాయక్ గతంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడిగా ఉంటూ ఈ మధ్యనే బీజేపీలో చేరారు. బిజెపి విధానాలు నచ్చక అసంతృప్తితో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందిని గ్రహించి తన సొంత గూటికి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నాయకత్వంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దనసరి సీతక్క సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకుల రాకేష్ గౌడ్ పాల్గొన్నారు.

జాతీయ ఉపాధి హామీ పనులు పేరుకే...!

-పశువుల నీటి తొట్టెలు అలంకార ప్రాయం...
-చేసిన పనులు బిల్లులు మాయం...
-మండు వేసవిలో నీరు లేక పశువుల అగమ్యగోచరం..
-నీటి తొట్ల లో నీరు నింపని పంచాయతీ అధికారులు...!

బయ్యారం ,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల కింద బయ్యారం మండలంలో వేసవిలో పశు పక్షాది గొంతు తడుపుకునేందుకు పశువులకు నీటి తొట్టెలు అధికారులు నిర్మాణం చేసినా అవి అలంకారంగానే దర్శనమిస్తూ నిరూపయోగంగా మారాయి. ఏప్రిల్ మాసంలో మునుపెన్నడూ లేని విధంగా ఎండలు దించి కొడుతున్నాయి.మండంలంలోని చుట్టూ పక్కల వాగులు, చెరువులలో నీరు లేక ఎండి పోయాయి.దీనితో దాహార్తిని తీర్చుకునేందుకు పశువులు, ప్రకృతిలో ఎండ వేడిమి తట్టుకోలేక అవి మృత్యువాత పడుతున్నాయి. దీనితోఈ జీఎస్ నీటి తొట్ల నిర్మాణాలు అలంకార ప్రాయంగా నిలిచి దాహార్తిని తీర్చే పశువులను వెక్కిరిస్తూ ఉన్నాయి...దీనితో తొట్లల్లో నీరు పోయిల్సిన పంచాయతీ అధికారులు మీనా వేశాలు లెక్కపెడుతుండటం గమనార్హం. మంజూరు 9,ఉపాధి హామీ పథకంలో నీటి తొట్టెలు 4 మాత్రమె నిర్మాణం.

మండలంలో 29 జీపీలు, పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం , జాతీయ ఉపాధి హామీ పథకంలో 2021-22 సంవత్సరం లో అధికారులు ఇర్సిలాపురం 01, జగ్గు తండా 01, కస్తూరి నగరం 01, కొత్తగూడెం 02, కొత్తపేట 02 బయ్యారం 01, గౌరారం 01, నామలపాడు 01 సంతలాల్పోడు తండాలో 01 నిధులు మంజూరు కాగా నాలుగు పంచాయతీలలో మాత్రమే పశువుల నీటి తొట్ల నిర్మాణం చేశారు.వాటిలో జగ్గు తండా 01, కొత్తపేట 01 బయ్యారం 01, నామాలపాడు 01, వీటికి ఒక్కొక్క దానికి 24 ,211 రూపాయలు నిధులు వెచ్చించి నిర్మాణం గావించారు.మండలంలో 10 మంజూరు కాగా సగం కూడా నిర్మాణం చేయకుండానే,కొన్ని నిర్మాణం చేసినా సంబందిత గుత్తేదారులకు నిధులు ఇవ్వకుండా నే అప్పటి పంచాయతీ జూనియర్ కార్యదర్శి,సంబందిత అప్పటి ఎంపిడిఓ అధికారులు నిధుల కైంకర్యా నికి పాల్పడి,చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నీటి తొట్ల నిర్మాణం చేసినా ... డబ్బులు ఇవ్వలే...బాణోత్ రమేష్.2021-22 సంవత్సరం లో మండలంలోని కొత్త పేట పంచాయతీ కరెంట్ ఆఫీసు పక్కన జాతీయ ఉపాధి హామీ పనుల కింద పశువుల దాహార్తిని తీర్చేందుకు 30 వేల ఖర్చులతో పనులు చేసినా నేటికీ ఆ బిల్లు ఇవ్వలేదు.ఆ బిల్లు కొత్త పేట పంచాయతీ కి డిఆర్ డిఓ ఆఫీసు నుండి బిల్లు 13 వేల రూపాయలు వచ్చినా అప్పటి ఎంపిడిఓ చలపతిరావు ఇవ్వకుండా తాత్సారం చేశారు.నేటికి ఆ బిల్లు నాకు ఇవ్వకుండా పంచాయతీ అధికారులు నిధుల కైంకర్యా నికి పాల్పడినారు.దీనిపై ఎంపిడిఓ శ్రీనివాసరావును వివరణ కోరగా ఈ విషయం తమకు తెలియదని పూర్తి వివరాలు పాత రికార్డులను పరిశీలించి సమాచారం తెలుపుతామని అన్నారు.

రేణుక అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జయ వీర్

సాగర్ నియోజకవర్గము ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) అనుముల మండలంలోని కొరివేనిగూడెం గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూరు కిరణ్ రెడ్డి ఆహ్వాన మేరకు శ్రీ లక్ష్మి రేణుక అమ్మవారిని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, దేప తిరుపతి రెడ్డి,కుందూరు రాజేందర్ రెడ్డి, కలసాని చంద్రశేఖర్, మేరెడ్డి వెంకట నరసింహారెడ్డి, వెంకట రమణారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు మారుపాక నరసింహ,కొంగరి రమణయ్య, పేర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకును పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ ఈఈ

ఖానాపూర్,ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీ పరిధిలో గల వాటర్ ట్యాంక్ ను ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వెంకటేష్ పరిశీలించారు.ఆదివారం రోజున గ్రామంలో గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న పైపులైనును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా గ్రామంలో ఎక్కడైనా పైపులు లీకేజీలు,బోర్లు చెడిపోవడం లాంటివి ఏమైనా ఉంటే పూర్తి చేసి త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ అబ్రహం,ఈవో రాహుల్ పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ యువతకు ఆదర్శం..

కొండపాక/వుదయం: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువతకు ఆదర్శం అని బీజేవైఎం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్ అన్నారు.ఆదివారం బీజేవైఎం రాష్ట్ర కోఆర్డినేటర్ నేమూరు ఆంజనేయులు గౌడ్, మండల యువమోర్చా ఆధ్వర్యంలో యువ చౌపాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని యువత నూతన ఓటర్లకు భారతీయ జనతా పార్టీ అభివృద్ధి పథకాలను వివరించాలన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధిని పురోగమించింది అన్నారు. కార్యకర్తలు బూతు స్థాయి నుంచి కష్టపడి, బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ జక్కుల అనిల్,జక్కుల సాయి, ఉపేందర్, మండల బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ రాకేష్ యాదవ్, అరవింద్,మహేష్,మధు తదితరులు ఉన్నారు.

పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించిన మహిళలు

నిజాంసాగర్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిది): నిజాంసాగర్ మండలంలోని హసన్ పల్లి గ్రామంలో ఆదివారం గ్రామ పెద్దల సమక్షంలో పెద్దమ్మ తల్లి అమ్మవారికి బోనాల పండుగ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటి నుండి మహిళలు ఉదయం ప్రత్యేక నైవేద్యాలను వండుకొని ఆ నైవేద్యాలను భవనంలో ఉంచి అట్టి బోనాలను తలపై ఎత్తుకొని డప్పు చప్పుల నడుమ గ్రామ శివారులో గల అమ్మవారి ఆలయానికి తీసుకువెళ్లి ఆలయం వద్ద పెద్దమ్మ తల్లికి గంగ అభిషేకం నిర్వహించారు అనంతరం అమ్మవారికి పసుపు కుంకుమ చీర సారెలు సమర్పించి గాజులు ధరింపజేసి భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు. తమ గ్రామాన్ని ప్రజలను పాడిపంటలను చల్లంగా చూడు తల్లి ప్రతి ఏడూ ఇదే మాదిరిగా నీకు పండగ జరిపిస్తాం అంటూ అమ్మవారిని వేడుకున్నారు. ఈ వేడుకలలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి బాలరాం నాయక్ నీ భారీ మెజారిటీ తో గెలిపించాలి.

సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.

బయ్యారం ,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): మండలంలోని సర్సాతండా జీపీ లోనీ మాన్య తండా,సర్సాతండా,నాగారం తండాలలో తిరిగి ప్రచారం నిర్వహించిన సోసైటీ చెర్మన్ మూల మధుకర్ రెడ్డి,ప్రతి ఓటర్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పలు పథకాలు, అభివృద్ధి ఫలాలు అందరికి అందాలంటే ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేయాలిసిన అవసరం ఉంది అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం బలరాం నాయక్ గెలుపుకు ప్రతి ఒక్కరం కృషి చేయాలిని కోరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బలరాం నాయక్ గెలుపు కోసం కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అండర్ 17 చెస్ ఛాంపియన్ గా కొలిపాక వివేక్ మన్వీహాస్

హనుమకొండ, ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి) : తిరుమల తిరుపతి దేవస్థానం హనుమకొండ లో ఆదివారం వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 17 బాలుర పోటీలో మోంటెస్సోరి ప్రైమ్ స్కూల్కు చెందిన 6వ తిరగతి విద్యార్థి కొలిపాక వివేక్ మన్వీహాస్ చెస్ ఛాంపియన్ గా నిలిచాడు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా తెలుగు ఫిల్మ్ ఆండ్ టీవీ డైరెక్టర్ అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వరంగల్ నగరంలోని చాలా మంది ఛాంపియన్లు గా తయారవ్వాలని సమావేశానికి హాజరైన తల్లిదండ్రులను ఉద్దేశించి కోరారు. ఈ కార్యక్రమం లో డబ్ల్యూడిసిఏ ప్రధాన కార్యదర్శి టిఎన్.కృష్ణ, కార్య నిర్వాహకులు పి. కన్నా ముఖ్య సమన్వయకర్త సిహెచ్ శ్రీనివాస్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పులాజీ బాబా ధ్యాన కేంద్రం 13వ వార్షికోత్సవాలు

కాసిపేట ఏప్రిల్ 21 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని గట్రావల్లి గ్రామపంచాయతీ ఇప్పలగూడలో

పులాజీ బాబా ధ్యాన కేంద్రం 13వ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు ముందుగా గ్రంథ పూజ చేసి ధ్యాన ధారణ చేశారు అనంతరం వివిధ ప్రాంతాల ధ్యాన కేంద్రాల నుండి వచ్చిన ముఖ్య అతిథులు అతిథులు తమ అనుభవాలతో ఆధ్యాత్మిక బోధన చేశారు

ఈ కార్యక్రమానికి ఇప్పలగూడ ధ్యాన కేంద్రం అధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ పెంద్రం రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆత్రం భగవంత్ రావు కేశ్లగూడ ధ్యాన కేంద్రం అధ్యక్షులు మోడీ ధ్యాన కేంద్రం అధ్యక్షులు జానకిరామ్ సుద్ధ గూడా ధ్యాన కేంద్రం నుండి ధర్మరావు పటేల్ పుంజీ మేరిగూడ ధ్యాన కేంద్రం నుండి హనుమంతు వాగ్దారి ధ్యాన కేంద్రం నుండి దేవ్ రావ్ భీమన్న గురువు చిన్న భీమయ్య కొమ్ముల బాపు పల్లె మల్లయ్య సంద్ర భూమన్న ఆధ్యాత్మిక సత్సంగా విషయాలను తమ అనుభవాలతో భక్తులకు బోధన చేశారు ధ్యానం చేయాలని ధ్యాన సాధన తో మంచి జ్ఞానం చేకూరుతుందని సమాజంలో మంచి వ్యక్తిగా ఎదగవచ్చని అందరు చదువుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కుమ్రం మహదు రాయి సిడం రాము మాడవి తిరుపతి కనక మన్ను ఆత్రం రాజు వి.తిరుపతి పెంద్రం పత్తూ బాయి సిడం సుక్కు బాయి పెంద్రం ముత్తు బాయి కుడిమేత ఆర్జు బాయి తదితర భక్తజనులు పాల్గొన్నారు

మాగి అభయాంజనేయ ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

నిజాంసాగర్, ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో గల అభయాంజనేయ ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి ఒకరు ఇద్దరు చొప్పున ప్రజలు ఆలయానికి చేరుకొని స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ నిర్వాహకులు మేంగారం శ్రీనివాస్ తెలియజేశారు. ఈ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలో కాంగ్రెస్ నాయకులు చీకోటి జయప్రదీప్, చాకలి పండరి గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో భీమా నాయక్ దంపతుల ప్రత్యేక పూజలు..

మర్రిగూడ, ఏప్రిల్ 21, (వుదయం ప్రతినిధి): మండలంలోని రాజపేట తండా గ్రామ పంచాయతీలో గల, పద్మశాలి కాలనీలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి వట్టిపల్లి మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎస్టి సెల్ ఛైర్మన్ రమావత్ భీమా నాయక్ లలిత దంపతులు లక్ష రూపాయల ఖర్చుతో ధ్వజస్తంబాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం ప్రతిష్ట కార్యక్రమంలో భీమా నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ, భగవంతుడి కృపతో ప్రజలు సుఖంగా జీవించాలని, అన్నదాతలకు కాలం కలిసొచ్చే విధంగా ఆంజనేయ స్వామి కాపాడాలని పూజలు నిర్వహించి, భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న భీమా నాయక్ దంపతులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోటేష్, రాజేందర్, ఈశ్వర్, జయప్రసాద్, రవి, రాపోలు యాదగిరి, పెద్దయ్య, నాయకులు బిచ్చు నాయక్, మారగోని రాము, గోపి నాయక్, అల్వాల్ రెడ్డి, కర్నాటి శ్రీకాంత్, మారగోని సుదీర్, జింకల శేఖర్, కొండల్, రాజపేట తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, పెద్దులు, నరేష్, దశరథ, నరేష్ నాయక్, విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు..

షేక్ అనీఫ్ కాంగ్రెస్ పార్టీ లో చేరిక

యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): మోత్కూర్ మండల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బి ఆర్ ఎస్ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు షోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ అనీఫ్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మోత్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ళ సోమిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుగుల నరసింహ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కారుపోతుల వెంకట్ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు బీసు శ్రావణ్, మూల నరసింహ, జంగా సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

కొడంగల్, ఏప్రిల్ 20(ఎ.ఎం.ఎస్): భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మద్దతుగా వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి నేతృతంలో శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 29వ వార్డు లో ఇంటిటి ప్రచారం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు రియాజ్, కెపి రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రెడ్డి, మాజీ కౌన్సిలర్ సుశీల్దార్ ప్రచారంలో పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

తాండూరు, ఏప్రిల్ (ఎ.ఎం.ఎస్): పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరు పనిచేయాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని రోహిత్ రెడ్డి నివాసంలో తాండూరు పట్టణం, తాండూరు, పెద్దేముల్, యాలాల, బషీరాబాద్ మండలాల ముఖ్య నాయకులతో వేరువేరుగా సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో తాండూరు ప్రాంతాలకు ఒరిగేదేమిలేదన్నారు.

చిన్న హనుమాన్ జయంతి కి కట్టుదిట్టమైన భద్రత..

అదనపు ఎస్పీ వినోద్ కుమార్

జగిత్యాల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు హనుమాన్ జయంతి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి అదనపు ఎస్పీ మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని ఏలాంటి నేరాలకు తావులేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని భక్తులతో స్నేహపూర్వకంగా ఉండాలన్నారు ఈ యొక్క బందోబస్తును సెక్టారులుగా విభజించడం జరిగిందని తెలిపారు అనంతరం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటలను పరిశీలించారు ఈకార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ సిఐ లు రవి రామ్ నరసింహారెడ్డి ఆర్ఐ వేణు ఎస్ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

చిన్న హనుమాన్ జయంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి...

జగిత్యాల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి) కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో స్వామి వారి చిన్న అన్న జయంతి ఉత్సవం తేదీ 22 4 2024 నుండి 24 4 2024 వరకు వైభవంగా నిర్వహించబడును ఈ సందర్భంగా విచ్చేసి భక్తుల సౌకర్యం చలో సందులు వేయడం జరుగుతుందని వేసవికాలం కనుక భక్తుల సౌకర్యార్థం కాళ్లు కాలకుండా దేవాలయ ప్రాంగణంలో కాయిర్ మ్యాట్స్ తో పాటు ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగింది స్వామి వారి చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా దీక్షా స్వాములు ప్రత్యేకంగా దీక్ష మండపం నందు అసౌకర్యాలు లేకుండా 5 క్యూ గాలరీస్ ఏర్పాటు చేయడం జరిగింది మాల విరమణ చేయుటకు వీలుగా దీక్ష మండపం నందు సుమారు 300 మంది అర్చకులను ఏర్పాటు చేయడమైనది భక్తులు దీక్షా స్వాములకు తరనీలాలు తీయుటకు మూడుచోట్ల ప్రత్యేక స్థలములను ఏర్పాటు చేసి సుమారు 1500 మంది నాయి బ్రాహ్మణుల తో పూర్తిస్థాయిలో భక్తులకు మొక్కుబడి టికెట్లు అందించడం జరుగుతున్న క్యూ లైన్ ల యందు భక్తులు సేవా సమితి వారి ద్వారా త్రాగునీరు ఏర్పాటు చేయడమైనది భక్తుల సౌకర్యార్థం కోనేరు వద్ద పవర్ ఏర్పాటు చేయటం జరిగింది కోనేరు అందు మీరు ప్రతిరోజు మార్చి కొత్తనీరు నేను కూడా జరుగుతున్నది దేవాలయ ప్రాంగణం నందు 28 స్థలములలో భక్తుల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేయడమైనది ఏడు స్థలాలలో పార్కింగ్ ఏర్పాటు చేసి అక్కడ త్రాగునీరు టెంట్ జనరేటర్ ద్వారా విద్యుత్ దీపాలు అమర్చడం జరిగింది దేవాలయానికి వచ్చే దీక్ష స్వాములకు భక్తులకు సౌకర్యం ప్రస్తుతం ఉన్న టాయిలెట్స్ తో పాటు వివిధ తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం

జరిగింది. అలాగే పార్కింగ్ స్థలంలో మొబైల్ టార్గెట్ ఏర్పాటు చేయడమైనది పార్కింగ్ చేయి స్థలం నుండి దేవాలయం వరకు విచ్చేయుటకు వీలుగా రెండు ఆర్టీసీ బస్సులను దేవాదాయం తరపున ఉచితంగా ఏర్పాటు చేయడమైనది భక్తుల విక్రయార్థమై సుమారు నాలుగు లక్షల లడ్డూల ప్రసాదం తయారు చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు పులిహోర ప్రసాదం తయారు చేయడం జరుగుతున్నది ఇట్టి తయారు చేసిన ప్రసాదములను భక్తులకు విక్రయించుటకు వీలుగా భక్తుల సౌకర్యం మై ఏడు ప్రసాదం టికెట్ల కౌంటర్లను ఏడు కౌంటర్లు ప్రసాదములు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది దీక్ష విరమణ శీఘ్రదర్శనము తలనీరాల టిక్కెట్టు విక్రమ్ కౌంటర్లు ఆరు స్థలముల యందు ఏర్పాటు చేయడమైనది స్థానిక డైరీ వారి ద్వారా డోనర్ ద్వారా కూడా భక్తులకు బట్టర్ మిల్క్ మజ్జిగ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ ఏ విధంగా ఏర్పాటు చేయడమైనది దేవస్థానం నందు భక్తులతో పాటు వివిధ శాఖల అధికారులు డ్యూటీ సిబ్బంది సానిటేషన్ సిబ్బంది డిప్యూటేషన్ సిబ్బంది భక్తులకు నిత్యాన దానము ప్రత్యేక ఏర్పాటు చేయబడినది అలాగే శ్రీ లలిత సేవా ట్రస్ట్ కరీంనగర్ వారిచే మూడు రోజులు నిరంతరముగా అన్నదానము నిర్వహించుటకు ఏర్పాటు చేయడమైనది దేవాలయ ప్రాంగణంలో తాత్కాలిక విద్యుత్ దీపాలంకరణ మైక్ సిస్టం ఏర్పాటు చేయబడినది వివిధ ప్రదేశంలో ఆర్చి గేట్లు హెల్డింగ్స్ బ్యానర్స్ ఏర్పాటు చేయడం జరిగింది దేవాలయ పరిసర ప్రాంతాలలో భక్తుల భద్రతా నిమిత్తమున్న నాలుగు సీసీ కెమెరాలుకు అధనంగా 48 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి ఉత్సవాల సందర్భంగా భద్రత చర్యలలో భాగంగా పోలీస్ శాఖ నుండి సుమారు 900 మంది వరకు వివిధ క్యాడర్లో గల పోలీసు అధికారులు సిబ్బంది భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు మెట్ల వారి వైపు కూడా అధనంగా దీక్షా స్వాముల నిమిత్తం టికెట్ కౌంటర్స్ ఏర్పాటు చేయబడినవి హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా 6 స్థలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేయబడినవి ఫైర్ డిపార్ట్మెంట్ ద్వారా స్టాండ్ మైక్ వెహికల్ ఏర్పాటు చేయబడినది శానిటేషన్ పూర్తిగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీరాజ్ అధికారి పర్యవేక్షణలో జరుగుతున్నది సంబంధిత సానిటేషన్ సామాగ్రి సానిటేషన్ సిబ్బందిని ఎంగేజ్ చేయడం జరిగింది జిల్లా కలెక్టర్ సూచన మేరకు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశంల మేరకు పోలీస్ సిబ్బంది వారి విధులు దేవాలయం వద్ద క్యూలైన్ నిర్వహణ వాహనాల పార్కింగ్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు తీసుకున్నారు దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం డి కృష్ణ ప్రసాద్ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వహణాధికారి శ్రీ రాజరాజేశ్వర స్వామి వేములవాడ దేవస్థాన సేఫ్టీ ఆఫీసర్గా నియమించారు పనులను పర్యవేక్షిస్తున్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం శాఖల అధికారులను ప్రత్యేకంగా దేవాదాయ వివిధ ప్రాంతాలలో పాయింట్ మైజ్ గా డ్యూటీలు ఏర్పాటు చేయుటకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది జిల్లా అధికారులందరూ ఏర్పాటు పర్యవేక్షిస్తున్నారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్వయంగా విచ్చేసి పరిశీలించడం జరిగింది చిన్న జయంతి ఉత్సవంల సందర్భంగా భక్తులు వారి మొక్కలు చెల్లించుటకు అన్ని ఏర్పాట్లు చేయబడినవి అన్ని శాఖల అధికారులతో ఉత్సవములు దిగ్విజయంగా జరుగుటకు చర్యలు గైకొనబడుచున్నవి

చామల నామినేషన్ కు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 21 వుదయం ప్రతినిధి : మోత్కూర్ మున్సిపాలిటీతో పాటు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చామల నామినేషన్ కు తరలివెళ్లారు. పార్టీ జెండాలు చేతపట్టి నినాదాలు చేస్తూ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఫైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కారుపోతుల వెంకట్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, ఎండి.సమీర్, మెంట నగేష్, పల్లె భిక్షం, ఉయ్యాల అంజయ్య, ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ తదితరులు పాల్గొన్నారు.

టీజేయు ఆధ్వర్యంలో సాక్షి విలేఖరి జహంగీర్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 21 వుదయం ప్రతినిధి : టీయూడబ్ల్యూజే ఐజేయు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అక్రిడేషన్ కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు మోత్కూర్ సాక్షి విలేఖరి వెలిమినేటి జహంగీర్ జన్మదిన సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానుర్ వారి నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చేపూరి అనిల్, సిరిపురం దశరథ , సూరారపు నరేష్, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిబి పాటిల్ సమక్షంలో భారీ చేరికలు

సంగారెడ్డి జిల్లా ,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): జహీరాబాద్ పట్టణం లో బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో 200 మంది బీజేపీ లో చేరారు.

పట్టణంలోని బిజెపి కార్యాలయం, దత్తాత్రేయ కాలనీ , నారాయణ రెడ్డి కాలనీ లో బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చిన్న హనుమాన్ జయంతి కి కట్టుదిట్టమైన భద్రత

అదనపు ఎస్పీ వినోద్ కుమార్

జగిత్యాల ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహోత్సవలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా అదనపు ఎస్పీ తెలిపారు. ఆదివారం చిన్న హనుమాన్ జయంతి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి ఏర్పటూ చేసిన సమావేశం లో అదనపు ఎస్పీ మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని, భక్తులతో స్నేహపూర్వకంగా ఉండాలని అన్నారు. ఈ యొక్క బందోబస్తు ను సెక్టారులు గా విభజించడం జరిగింది అని తెలిపారు. అనంతరం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ , సి.ఐ లు రవి, రామ్ నరసింహారెడ్డి,%=×% వేణు, ఎస్ఐ లు పోలీసు సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

స్లెట్ హైస్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు

జగిత్యాల ఏప్రిల్ 21(వుదయం ప్రతినిధి): పట్టణంలోని మిషన్ కాంపౌండ్ లో గల స్లెట్ హైస్కూల్లో ఆదివారం విద్యోత్సవం సందర్భంగా విద్యార్థిని , విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మిషన్ కాంపౌండ్ లో గల స్లేట్ హైస్కూల్లో విజయోత్సవ వేడుకల్లో భాగంగా పూజా కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ ఎడమల జగన్మోహన్ రెడ్డి నిర్వహించి అనంతరం పాఠశాల ప్రగతి నివేదిక సమర్పించారు. ఈసందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలను ఎనిమిది సంవత్సరాల నుండి ఆదరించిన పోషకులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు కూడా మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా మాకు అందించాలని కోరుకుంటూ , ఐఐటి జేఈఈ, నీట్ , డిజిటల్ తరగతులను వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. అందుకు విద్యార్థులు పోషకులు సహకారం అందించాలని జగన్మోహన్ రెడ్డి కోరారు. నర్సరీ, జూనియర్ కేజీ, సీనియర్ కేజీ ఆణిముత్యాల ఆట, పాటలు సంబరాలు ఆకాశాన్ని అంటగా దాంతో టీచర్లు సంతోషానికి అవధులు లేకుండాపోయాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతి రెడ్డి, , ప్రిన్సిపాలు స్వప్న, డైరెక్టర్ రాజ్యలక్ష్మి . రవీందర్ రెడ్డి. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాలకు శ్రద్ధాంజలి.

ఖానాపురం ,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ఇరువురు లావుడియా యాకూబ్(38) అల్లాడి లక్ష్మి(69) ఇరువురు అనారోగ్యంతో మృతి చెందగా ఇరువురు మృతదేహాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి సందర్శించి మృతదేహాలపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే శ్రీ గుంజేడు ముసలమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జెటోత్ నరసింహ నాయక్, మండల సహాయ కార్యదర్శి జంగిలి రాజ్ కుమార్, మాజీ వార్డ్ నెంబర్ అజ్మీర రాజునాయక్, మాజీ అధ్యక్షుడు ఆరే సంపత్ కుమార్, సీనియర్ నాయకులు నాంచారి కుమార్, వల్లే రవి, మహంకాళి నరేష్, జాటోత్ బాలు, జాటోతు రామకోటి, జాటోతు రాజు, అంగుతు రాజు, మద్దూరు మొగిలి, ఎమ్మ కొమురయ్య, చందు అశోక్, దొంతరబోయిన రవి, గాదరబోయిన మహేందర్, విజేందర్, బుడమే కుమారస్వామి,, జటోత్ బద్రు తదితరులు పాల్గొన్నారు.

పట్టించుకోని పంచాయతీ అధికారులు మరమ్మత్తు పనులు చేపట్టిన వాడ నివాసులు

కాసిపేట ఏప్రిల్ 21 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీ 1 వ వార్డ్ అచ్యుత్ రావు గూడెంలో త్రాగు నీరు బోర్వెల్ ప్లాట్ ఫాం చెడిపోయి మూడు సంవత్సరాలు అవుతుంది గతంలో పత్రికల ద్వారా ప్రచురించిన గ్రామపంచాయతీ సెక్రటరీ కవిత కి పలుమార్లు విన్నవించిన బోర్ వెల్ ప్లాట్ ఫాం మరమ్మత్తు పనులు చేపట్ట లేదని ప్లాట్ ఫాం మొత్తం చెడిపోయి చుట్టూ నీళ్లు నిలిపి దుమ్ము పడి నీళ్లు కాలుష్యం అవుతుంది అనారోగ్యాలకు గురవుతున్నారు గత పాలకులకు కూడా ఎన్నోసార్లు చెప్పిన వారి పదవి కాలం అయిపోయిన బోర్వెల్ ప్లాట్ ఫామ్ మాత్రం నిర్మాణం కాలేదు అని ఎన్నిసార్లు చెప్పినా ఎవరు పట్టించుకోకపోవడంతో వాడలో ఉన్నటువంటి వారు అందరూ కలిసి ప్లాట్ ఫాం నిర్మించడం జరిగింది అని వాడ నివాసులు కొడప కృష్ణ కొడప శేఖర్ కొడప జంగు పెంద్రం సుధాకర్ కనక జంగు సెడ్మకి సోము కొట్నాక మారుతి మాడవి దశరథ్ ఆత్రం జంగు సిదం తిరుపతి కోవ రాకేష్ కోవ మానిక్ రావు తెలిపారు పాలకులు అధికారుల తీరుపై సోషల్ మీడియా ద్వారా పలువురు ఖండిస్తున్నారు

బుద్ధి అఖిల్ కు స్వాగతం పలికిన గ్రామస్తులు

కొండపాక/వుదయం: మండల కేంద్రానికి చెందిన బుద్ధి అఖిల్ అఖిలభారత సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో 321 ర్యాంక్ సాధించిన విషయం తెలిసిందే, ఆదివారం బుద్ధి అఖిల్ తన స్వగ్రామం కి ఐఏఎస్ ర్యాంక్ సాధించిన తర్వాత మొట్టమొదటిగా గ్రామానికి విచ్చేస్తున్నందున యువకులు గ్రామస్తులు బుద్ధి అఖిల్ కు స్వాగతం పలికి గజమాల సత్కరించి పెద్ద ఎత్తున గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. స్వగృహంలో గ్రామస్తులు చిన్ననాటి స్నేహితులు అఖిల్ తో కలిసి కేకును కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. పలు గ్రామాల యువజన, కుల సంఘాల ప్రతినిధులు శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేశారు. ఐఏఎస్ కావాలని వేయింపవలు కష్టపడి చదవాలని తాను ఐఏఎస్ సాధించడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం,సహకారం ఎనలేదని అఖిల్ గర్వంగా చెప్పారు.

కోమురం భీమ్ అసిఫాబాద్, ,ఏప్రిల్ 21 (వుదయం ప్రతినిధి): పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కాపల్లి, లో బుధవారం రోజున జిల్లా ఎస్. పి. కే.సురేష్ కుమార్ అదేశాలమేరకు, పెంచికల్ పేట్ పోలీసు స్టేషన్, పరిధిలో, డి.ఎస్.పి.కరుణాకర్, ఆధ్వర్యంలో, సి.ఆర్.పి.ఎఫ్, భద్రత బలగలతో, ఫ్లాగ్ మార్చ్ ను జెండా ఊపి, ప్రారంభించారు. ఈ ఫ్లాగ్ మర్చ్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు శాంతి యుతంగా జరిగేల ప్రజలు అందరూ సహకరించాలని, ఎలాంటి వర్గ బేధాలు, అల్లర్లు, జరగకుండా, చూడాలని, ఎవరైనా చట్ట విరుద్ధంగా, ప్రవర్తించిన గొడవలు సృటించాలని చూసిన, వారిపై చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకుంటామని, అన్నారు. ఏవైనా సమస్యాత్మక అల్లర్లు జరిగితే, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియ జేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో, కాగజ్ నగర్, రూరల్, సి.ఐ. అల్లం.రాం బాబు, ఎస్,ఐ. కొమురయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వేక్షని ఆరోగ్యం

అందమైన చర్మం కోసం సులభమైన ఆఎజ మనుకా హనీ ఫేస్ ప్యాక్స్

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ప్రపంచవ్యాప్తంగా మనుకా హనీలో లభించే చర్మ సంరక్షణ గుణాలు ప్రాచుర్యం పొందాయి. మనుకా చెట్లు సమృద్ధిగా ఉండే ఆస్ట్రేలియా మరియు న్యూజీలాండ్ దేశాలలో మనుకా హనీ ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రత్యేకరకమైన తేనెలో యాంటీబాక్టరియల్ అలాగే యాంటీఇన్ఫ్లమేటరీ ప్రాపర్టీలు సమృద్ధిగా ఉంటాయి. ఈ లక్షణాలు చర్మ సంబంధిన సమస్యలైన యాక్నే, ఎక్జిమా, ఏజింగ్ లక్షణాలతో పాటు మరిన్ని చర్మ సమస్యలను నయం చేయడానికి ఉపయోగపడతాయి. ఇందులో లభించే అద్భుతమైన చర్మసంరక్షణ పోషక విలువల వల్ల, మహిళలు మనుకా తేనెను తమ బ్యూటీ రొటీన్ లో భాగంగా చేసుకునేందుకు ఇష్టపడుతున్నారు. మానుకా హనీని చర్మ సంరక్షణ కొరకు వాడడం వలన అనేక చర్మ సమస్యలను అధిగమించవచ్చు అలాగే చర్మానికి కొత్త కాంతిని సంతరించుకోవచ్చు. సంక్షిప్తంగా చెప్పాలంటే, మీ చర్మానికి చక్కటి నిగారింపుని తీసుకురావాలంటే మీరు ఖచ్చితంగా మనుకా తేనెను మనుకా తేనెను మీరు నేరుగా చర్మానికి అప్లై చేయవచ్చు లేదా గ్రీన్ టీ, అలో వెరా వంటి చర్మానికి అత్యంత ప్రయోజనకరమైన పదార్థాలతో కలిపి కూడా వాడవచ్చు. ఇక్కడ, మనుకా హనీ ఫేస్ ప్యాక్స్ ని సులభ పద్ధతులలో ఏ విధంగా తయారు చేసుకోవాలో విపులంగా వివరించాము. ఈ ఫేస్ ప్యాక్స్ ని వాడడం ద్వారా వివిధ రకాలైన చర్మ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. చర్మానికి నిగారింపుని కలిగించే వివిధ రకాల మనుకా ఫేస్ ప్యాక్స్ ని ఇక్కడ వివరించాము. ఇవి పాటించి మీ చర్మంలోని ఆశాజనకమైన మార్పును గమనించండి. అందమైన చర్మం కోసం సులభమైన ఆఎజ మనుకా హనీ ఫేస్ ఫ్యాక్స్ 1. మనుకా హనీతో గ్రీన్ టీ పౌడర్:రెండు టీస్పూన్ల మనుకా హనీతో అర టీస్పూన్ గ్రీన్ టీ పౌడర్ ని కలిపి మిశ్రమాన్నితయారుచేసుకోండి. ఈ ప్యాక్ ని మీ చర్మంపై అప్లై చేసి అయిదు నుండి పది నిమిషాల వరకు ఉంచండి. ఆ తరువాత గోరువెచ్చని నీటితో ఈ ప్యాక్ ని తొలగించండి. ఈ ప్యాక్ ని రెండువారాలకు ఒకసారి ప్రయత్నించి ఆశించిన ఫలితాన్ని పొందండి. 2. మనుకా హనీతో వెనిల్లా ఎక్స్ట్రాక్ట్:ఒక టేబుల్ స్పూన్ మనుకా హనీతో అరా టీసూన్ వెనిల్లా ఎక్స్ట్రాక్ట్ ని కలపండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై జాగ్రత్తగా అప్లై చేసి దాదాపు పదిహేను నిమిషాల వరకు అలాగే ఉంచండి. ఆ తరువాత గోరువెచ్చటి నీటితో మీ ముఖాన్ని శుభ్రపరుచుకోండి. ఈ ప్యాక్ ని ప్రయత్నించి చక్కటి నిగారింపుని సొంతం చేసుకోండి. 3. మనుకా హనీతో ఆలివ్ ఆయిల్:ఒక టేబుల్ స్పూన్ మనుకా హనీతో ఒక టీస్పూన్ ఆలివ్ ఆయిల్ ని కలపండి. ఈ మిశ్రమాన్ని చర్మంపై అప్లై చేసి పది నిమిషాల తరువాత శుభ్రమైన నీటితో కలపండి. వారానికి ఒకసారి ఈ ప్యాక్ ని వాడడం ద్వారా చర్మానికి అవసరమైన పోషణని అందించవచ్చు. 4. మనుకా హనీతో పెరుగు:ఈ ప్యాక్ ను తయారుచేయడం చాలా సులభం. రెండు టీస్పూన్ల మనుకా హనీని ఒక టేబుల్ స్పూన్ తాజా పెరుగుతో కలపాలి. ఈ మిశ్రమాన్ని పేషియల్ స్కిన్ పై సున్నితంగా అప్లై చేయాలి. దాదాపు పది నిమిషాల తరువాత క్లీన్సర్ తో శుభ్రం చేసుకోవాలి. మచ్చలు కలిగిన చర్మానికి ఈ ప్యాక్ అద్భుతంగా పనిచేస్తుంది. వారానికి ఒకసారి ఈ ప్యాక్ ను వాడితే మంచి ఫలితం పొందవచ్చు. 5. మనుకా హనీతో పాల పొడి:ఒక టేబుల్ స్పూన్ మనుకా హనీతో ఒక టీస్పూన్ పాలపొడిని కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖంపై అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో శుభ్రంగా కడగాలి. నెలలో రెండు సార్లు ఈ ప్యాక్ ను అప్లై చేసినట్లయితే అందమైన చర్మం మీ సొంతమవుతుంది. 6. మనుకా హనీతో నిమ్మరసం:ఒక కప్పులో ఒక టేబుల్ స్పూన్ మనుకా హనీని అలాగే రెండు టీస్పూన్ల నిమ్మరసాన్ని కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక సన్నటి పొరలాగా చర్మంపై అప్లై చేయాలి. అయిదు నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో కడగాలి. వారానికి ఒకసారి ఈ విధంగా చేస్తే మెరిసే చర్మం మీ సొంతమవుతుంది. 7. మనుకా హనీతో ఎగ్ వైట్:ఒక కప్పులో ఎగ్ వైట్ ని తీసుకుని అందులో ఒక టేబుల్ స్పూన్ మనుకా హనీని కలపండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై అప్లై చేసుకొని పదిహేను నిమిషాల తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. పోర్ సైజ్ ని తగ్గించుకోవడం కోసం ఈ ప్యాక్ సహాయపడుతుంది. అలాగే చర్మంలోని ఎలాస్టిన్ ఉత్పత్తిని కూడా ఈ ప్యాక్ పెంపొందిస్తుంది. 8. మనుకా హనీతో అలో వెరా జెల్:ఒక టేబుల్ స్పూన్ మనుకా హనీని అలాగే ఒక టేబుల్ స్పూన్ అలో వెరా జెల్ ని కలిపి ఫేస్ ప్యాక్ ని తయారుచేసుకోవాలి. ఈ ప్యాక్ ని మీ ముఖంపై అలాగే మెడపై చక్కగా అప్లై చేయాలి. పది నిమిషాల తరువాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. వారానికి ఒకసారి ఈ ప్యాక్ తో మీ చర్మాన్ని గారాబం చేస్తే యాక్నే వంటి చర్మ సంబంధిత సమస్యలను సులభంగా అధిగమించవచ్చు. 9. మనుకా హనీతో బాదం పొడి:గుప్పెడు బాదం పప్పులను తీసుకుని బ్లెండర్ లో వేసి మెత్తని పొడిని తయారుచేసుకోవాలి. ఇప్పుడు ఒక టీస్పూన్ బాదాం పొడిలో రెండు టీస్పూన్ల మనుకా హనీని కలపాలి. ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖంపై అప్లై చేసుకొని పది నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో కడగాలి. ఈ బ్యూటీ ప్యాక్ ని వారానికి ఒకసారి అప్లై చేసుకున్నట్లయితే చర్మంలో చక్కటి నిగారింపుని గమనించవచ్చు.

మూసుకుపోయిన డ్రైన్ మరియు టాయిలెట్స్ శుభ్రం చేసే ఇంటి చిట్కాలు

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): మీ టాయిలెట్ చెత్త-చెదారాలతో బాగా మూసుకుపోయిందా ? కొన్నిరకాల ఇంటి చిట్కాలను పాటించడం ద్వారా మూసుకుపోయిన డ్రైన్ మరియు టాయిలెట్స్ శుభ్రపరచవచ్చు. ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు మనము సాధారణంగా చేసే పని ఏమిటంటే, అలా అడ్డుకు పోయిన చెత్తను గట్టిగా కన్నంలోకి నెట్టడం ద్వారా శుభ్రం చేస్తాము. ఇలా చెత్తను ఒక పెద్ద పైప్ నుండి బయటికు వెళ్లేలా చేయడానికి మనం రకరకాల సాధనాలను ఉపయోగిస్తాము. ఆ తర్వాత నీటిని పోసి ఆ పైప్పు శుభ్రం చేస్తాము. మీరు ఇలాంటి పరిస్థితిని అధిగమించడానికి బోల్డ్ స్కైకొన్ని సులభమైన చిట్కాలను మీ ముందుకు తీసుకువచ్చింది. మీరు ఇలా సూచించబడిన చిట్కాలను పాటించటం వల్ల ఎక్కువ ఖర్చు కూడా అవ్వదు. అలా అని మార్కెట్లో దొరికే కెమికల్ ప్రోడక్ట్స్ మాదిరి వంటివి కాదు. ఈ చిట్కాలను పాటించడం వల్ల మీ డ్రైన్ మరియు టాయిలెట్స్ అనేవి మరకలను అస్సు కలిగి ఉండవు. అందుకే ఈ చిట్కాలకు మేము అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాము. అవి మీ టాయిలెట్స్ను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా అందంగా కూడా ఉంచుతాయి. వీటితోపాటు మీ సింక్, బౌల్కు మంచి వాసనను కూడా కలగజేస్తాయి. మీరు ఈ క్రింది వివరించిన చిట్కాలను పాటించటం వల్ల డ్రైన్ మరియు టాయిలెట్స్ను మరింత శుభ్రంగా ఉంచబడతాయి. అలాంటి చిట్కాలు ఏమిటంటే, 1. బేకింగ్ సోడా మరియు ఉప్పు :ఈ రెండు పదార్థాలను ఒక పాత్రలోకి తీసుకోండి. వీటిని కలుపగా తయారైన మిశ్రమాన్ని సమస్యాత్మకమైన డ్రైన్ మరియు టాయిలెట్స్ లో పోయడం వల్ల, బుడగల రూపంలో తన పనితనాన్ని నెమ్మదిగా ప్రారంభిస్తుంది. మీరు ఈ మిశ్రమాన్ని టాయిలెట్లోకి పోసిన తర్వాత, ఒక స్తూపం వంటి ప్లంగర్ సాధనముతో - అడ్డంగా పేరుకుపోయిన వ్యార్థాన్ని ప్రధాన గొట్టంలోకి వెళ్లేలా గట్టిగా తోయాలి. ఈ చిట్కా అన్నిటికన్నా ఉత్తమంగా పనిచేస్తుంది. 2. ఆక్సీకరించబడిన డ్రింక్స్ :డ్రైన్ మరియు టాయిలెట్స్ను శుభ్రపరచడంలో ఈ చిట్కా చాలా బాగా పనిచేస్తుంది. సోడాతో పూర్తిగా నిండిన ఈ డ్రింక్స్ను ఉపయోగించడం వల్ల, చాలా తక్కువ సమయంలోనే టాయిలెట్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రపరిచేలా మ్యాజిక్ను చేయగలదు. 3. డిటర్జెంట్ :మీ డ్రైన్ మరియు టాయిలెట్స్ శుభ్రంగా తెరచుకొని ఉండకపోతే, వాటిని శుభ్రం చేయడానికి డిటర్జెంట్తో కూడిన నీళ్లను పోయాలి. ఇలా చేయటంవల్ల పొడిగా ఉన్న చెత్తను తడిగా మారుస్తుంది. ఆ తర్వాత ఒక ప్లంగర్ వంటి సాధనంతో చెత్తను లోతుగా తోయడం వల్ల మీ టాయిలెట్స్లో ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోతాయి. 4. హైడ్రోజన్ పెరాక్సైడ్ :ఒక కప్పులో 1/4 వంతుగా ఈ లిక్విడ్ను తీసుకొని ఉపయోగించడం వల్ల బాగా మూసుకుపోయిన డ్రైన్ మరియు టాయిలెట్స్ను బాగా తెరచి ఉంచుతుంది. అందుకోసం మీరు ఈ హైడ్రోజన్ పెరాక్సైడ్ టాయిలెట్లోకి వేసి కొన్ని నిమిషాలపాటు అలాగే ఉండనివ్వాలి. ఆ తర్వాత వేడి నీళ్లను పోసి శుభ్రంగా కడగాలి. 5. బేకింగ్ సోడా మరియు వెనిగర్ :మీ యొక్క జటిలమైన సమస్యను పరిష్కరించేందుకు ఈ 2 పదార్థాలతో కూడిన మిశ్రమాన్ని ఉపయోగించడం వల్ల, మీరు మంచి ఫలితాలను పొందగలరు. అందుకోసం 1/2 కప్పు బేకింగ్ సోడాను మరియు 1/2 కప్పు వెనిగర్ ను కలిపిన మిశ్రమాన్ని మూసుకుపోయిన టాయిలెట్స్ లో పోయాలి. 6. వేడినీళ్ళతో :బాగా వేడిగా వున్న బకెట్ నీళ్లను తీసుకొని - మీ సమస్యాత్మకమైన టాయిలెట్స్లో నెమ్మదిగా పోయాలి. ఇలా చేయడంవల్ల టాయిలెట్స్లో పేరుకుపోయిన చెత్త నమ్మదగినదిగా క్లియర్ అవుతుంది. 7. వెనిగర్ మరియు నిమ్మరసం :ఈ రెండు పదార్థాలు కూడా ఆమ్ల సంబంధమైన గుణాలను కలిగి ఉన్నాయి. కాబట్టి ఈ మిశ్రమాన్ని మీ సమస్యాత్మకమైన డ్రైన్ మరియు టాయిలెట్స్లో శుభ్రం చేయటంలో ఉపయోగించటం వల్ల మంచి ఫలితాలను కలిగిస్తుంది.. బీజింగ్ పౌడర్ :మీకు మీ టాయిలెట్స్ పరిశుభ్రంగా, అందంగా కనపడాలని అనుకున్నట్లయితే, మీరు ఈ బ్లీచింగ్ పౌడర్ను తప్పక ఉపయోగించండి. ఇది మీ సమస్యకు పూర్తి పరిష్కారాన్ని చూపగలదు.

బరువు తగ్గడం ఎందుకు అంత కష్టంగా ఉంటోంది?

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): అనారోగ్యం, కాలం యొక్క రేసులో మిమ్మల్ని వెనక్కి నెట్టవచ్చు. ప్రతి ఒక్కరూ ఒక మంచి సంతృప్తికరమైన జీవితానికై పోరాడుతూ ఉంటారు. కొందరు ప్రజలు ఆరోగ్యకరంగా ఉన్నప్పటికీ సాధారణంగా అధికంగా తినడం లేదా ఊబకాయం వంటి లక్షణాలను కలిగి ఉంటారు. కానీ వాస్తవంగా చెప్పాలంటే ఊబకాయం అనేది కేవలం అతిగా తినడం అనే అంశానికి మాత్రమే పరిమితమా? దీనికి సమాధానం 'కాదు' అనే చెప్పాలి. అతడు లేదా ఆమె రోజువారీ బరువు తగ్గే ప్రయత్నాల యొక్క ప్రణాళికలతో ఉన్నప్పటికీ, అధిక బరువుకు అనేక కారణాలు ఉండవచ్చు. 21 వ శతాబ్దంలో బరువు తగ్గడం అనేది ఎంతో క్లిష్టమైన సమస్యగా మనిషి జీవితానికి దారితీస్తోంది. ఇది ఒక మనిషి యొక్క వ్యక్తిగతం లేదా వృత్తి పరమైన అంశాల కారణంగా ఉంది. నేటి తరం ప్రజలు తమ కార్యకలాపాలు, రోజువారీ దైనందిన సమయంలో ఆహార నియమాల విషయంలోనూ, లేదా ఆరోగ్యకరంగా జీవించడానికి అవసరమయ్యే ఆచరణల విషయంలోనూ ఎంతో నిర్లక్ష్యం చేస్తున్నారు. మీ రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న మార్పులు చేయడం వలన బరువు తగ్గడానికి మీరు పడే కష్టాలకు బదులుగా పొందే ఫలితాలను చూసి మీరు ఆశ్చర్యానికి గురికావచ్చు. బరువు తగ్గడానికి చేసే ప్రయత్నంలో ఇతరుల సూచనలను ఆచరించినంత మాత్రాన ఫలితం లేదు. దానితో పాటుగా ఇతర ప్రేరణా మూలాలను కూడా అంతర్గతంగా అభివృద్ధి చేసుకోవడం అవసరం. మీ శరీరంలో అదనంగా ఉన్న బరువుని వాస్తవంగా ఎందుకు మీరు కోల్పోవాలనుకుంటున్నారు అనే దాని గురించి మీకు స్పష్టమైన అవగాహన లేదు అన్న విషయం ఒక కష్టతరమైన వాస్తవం. ఒక పరిపూర్ణ శరీరాకృతిని సాధించడానికి మీ యొక్క బరువు తగ్గాలనుకునే లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో కావాల్సిన నిరీక్షణకు అవసరమైనంత సహనాన్ని కలిగి ఉండాలి. రోజువారీ వ్యాయామ ఆచరణా క్రమాన్ని రికార్డు చేసుకోవడానికి ఒక పుస్తకాన్ని ఉంచుకోవడం ద్వార అది మీ లక్ష్యానికి ప్రతి రోజు స్వల్ప క్రమంలో మిమ్మల్ని ఎలా ముందుకు తెసుకువెల్తుందో పరిశీలించడానికి ఒక ఖచ్చితమైన మార్గంగా ఉంటుంది. సమతుల్యత కలిగిన తక్కువ కేలరీల ఆహారం బరువును తగ్గించుకోవటానికి తగినంతగా సరిపోతుందా? బరువు తగ్గడానికి చేసే ప్రయత్నంలో సరైన ఆహార నియమాలు మాత్రమే మీకు సహాయం చేస్తాయని మీరు ఆలోచిస్తున్నట్లు అయితే అది అంగీకరించడానికి వాస్తవంగా కాస్త కష్టమే. సరైన ఆహార నియమాలు ఒంటరిగా బరువు స్థిరత్వాన్ని కొనసాగించడానికి మీకు సహాయం చేయలేవు. మీరు టార్గెట్ బరువు సాధించడానికి నిలకడగా వ్యాయామం చేయాలి. మీరు భారీ వ్యాయామాలను ఉపయోగించకపోయినట్లితే కనీసం తేలికపాటి వ్యాయామాలు అయినా ఖచ్చితంగా మీ రోజువారీలో వ్యాయామంలో భాగంగా ఉండాలి. నడక, జాగింగ్ లేదా స్విమ్మింగ్ కూడా మీరు పటిష్టంగా మరియు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి, తద్వారా మీ శరీరాన్ని అదనపు బరువుకు పెరగకుండా నివారించడానికి మీకు సహాయపడుతుంది. అసమతుల్య ఆహారం మీరు బరువు తగ్గాలి అనుకున్న లక్ష్యాన్ని ఒక పీడకలగా మార్చవచ్చు. నా దినచర్యలో భాగంగా సక్రమమైన వ్యాయామం చేస్తున్నప్పటికీ మీ బరువులో మార్పు కనిపించడంలేదా? అయితే, సమాధానం అల్పాహారం, భోజనం మరియు విందు సమయంలో మీ టేబుల్ వద్ద ఏర్పాటు చేసుకునే రోజువారీ మీ మెను కావచ్చు. మీరు కేలరీలు తీసుకోవడం తగ్గించాలనుకుంటే కిరాణా దుకాణం వద్ద ఆహార ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్నప్పుడు ఆహార లేబుల్స్ చూడటం మంచి అలవాటుగా ఉంటుంది. అంతేకాకుండా, మీ వ్యాయామాల కోసం ఒక వ్యాయామ దినచర్య పుస్తకాన్ని నిర్వహించడం మాత్రమే కాకుండా అందులో భాగంగా మీరు తీసుకునే ఆహార వివరాల్ని ఆ పుస్తకంలో క్రింద రాసుకోవాలి. ఇది ఒక రకమైన మార్గదర్శకాన్ని ఏర్పరుస్తుంది. అది మీ బరువు తగ్గాలనుకునే ప్రయత్నంలో సరిపడనటువంటి వాటిని మిమ్మల్ని మీరు చుసుకున్నట్లయితే అవి మీ దృష్టికి తీసుకురాగలవు. మీ రెగ్యులర్ విరామాల్లో భోజనాన్ని సమయానికి అనుకూలంగా చిన్న భాగాలుగా తినడం ఎల్లప్పుడూ మంచిది. ఈ పద్ధతి మీకు ఒక మంచి అలవాటుగా ఉంటుంది. అంతే కాకుండా మీరు అతిగా తినడాన్ని నివారించేందుకు సహాయం చేస్తుంది. పిజ్జాలు, బర్గర్స్, వేపుళ్ళు మొదలైన జంక్ ఫుడ్స్ మిమ్మల్ని నోరూరించే విధంగా తప్పకుండా ఊరడిస్తాయి. కానీ వాటిపైకి మీ ధ్యాసను మళ్ళించే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి. అవి మీ బరువు తగ్గే కార్యక్రమానికి ఒక అవరోధం మాత్రమే కాదు, మీ జీర్ణ వ్యవస్థకు తీవ్రంగా హాని చేస్తాయి కూడా. రాబోతున్న వారం కోసం అయినా కనీసం ఒకసారి కూర్చుని ఒక మెనూ రుపొందించుకోవడం చాలా మంచి సలహా. ఈ విధంగా మీరు బరువు తగ్గడానికి చేసే ప్రయత్నంలో మంచి మార్గంలో వెళ్తున్నారా లేదా అని స్పష్టంగా తెలుసుకోగలరు. మీ జీవనశైలి సరియైనది కాకపోతే, మీరు బరువు తగ్గడానికి చేసే ప్రయత్నాలకు మాత్రమే ఆటంకాలు కలిగించడం కాకుండా మీ శరీరం యొక్క సాధారణ కార్యాచరణ కూడా భంగపడుతుంది. నేటి తరంలో మీరు ఉద్యోగాల్లో గంటలు గంటలు మీ డెస్క్ వద్ద కూర్చుని గడపాల్సి వస్తుంది. అది ఖచ్చితంగా మిమ్మల్ని ఊబకాయంకు గురి చేస్తుంది. మీరు దాన్ని ఎలా అధిగమించగలరు? సమాధానం - విరామాలను తీసుకోండి. అత్యధికమైన అంకితభావంతో పనిచేయడం చాలా అవసరం, కానీ ఖచ్చితంగా ఒక ఆరోగ్యకరమైన శరీరం కోల్పోయే పరిస్థితి వద్ద కాదు. మీ కుర్చీ నుండి నిలవండి మరియు కనీసం మూడు, నాలుగు గంటలకొకసారి చిన్న నడక నడవండి. చివరి మాటగా, ఒత్తిడి లేని జీవితం ప్రశాంతమైన జీవితానికి దారి తీస్తుంది. రోజువారీ ఆందోళనలు పని వద్ద లేదా ఇంట్లో మిమ్మల్ని నిరుత్సాహపరచవచ్చు, చివరికి ఇది మీ ఆరోగ్యకరమైన రోజువారీ జీవితాన్ని వదులుకోవడానికి దారితీస్తుంది. దాని మీద దృష్టి సారించడానికి ప్రయత్నించండి, తద్వారా మీరు మీ బరువు తగ్గడానికి చేస్తున్న ప్రయత్నాల నుండి విఫలం కాకుండా అది మీకు సహాయం చేస్తుంది. అంతేకాకుండా మీ బరువు తగ్గించుకునే ప్రయత్నంలో అడ్డంకులను అధిగమించడానికి మరియు మీరు మీ లక్ష్యాన్ని చేరుకోవడంలో సహాయపడగలదు.

మీ పాదాలపై ఆనెకాయలను తగ్గించే అద్భుతమైన ఇంటి చిట్కాలు

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): ఎవరికైనా ఎప్పుడైనా తమ పాదాలపై ఆనెకాయలు మొలిచి దానితో గోలంతా పడితే, ఈ చిరాకు తెప్పించే చర్మ స్థితి వలన వచ్చే కష్టాల గురించి తెలుస్తుంది. అవి కేవలం అందంగా కన్పించకపోవటమే కాదు, అనారోగ్యకరంగా, నొప్పి, అసౌకర్యాన్ని కూడా కలిగిస్తాయి. ఇవి సాధారణంగా కాలివేళ్ళ మధ్యన, మడమల వద్దా వస్తాయి. అవి అక్కడ చర్మాన్ని గట్టిగా, కఠినంగా మార్చేస్తాయి. ఎక్కువ ఘర్షణ, మృత చర్మకణాలు పేరుకుపోవటం, కలుషితాల వంటి చాలా కారణాలు పాదాలపై ఆనెకాయలను కలిగించవచ్చు. ఇప్పుడు ప్రస్తుతం మీరు ఈ సమస్యతో అసౌకర్యంగా బాధపడుతుంటే, మీరు ఆనెకాయలను అద్భుతంగా తగ్గించే కొన్ని సహజమైన చిట్కాలను ప్రయత్నించాలి. ఇక్కడ మేము కఠినమైన చర్మాన్ని మెత్తబర్చి, ఇంకా ఆనెకాయలను నయం చేసే కొన్ని మంచి చిట్కాలను పొందుపరిచాం, 1. విటమిన్ ఇ నూనె . విటమిన్ ఇ నూనె సహజంగా తేమనిచ్చే పదార్థం, ఇది పేరుకుపోయిన మృతచర్మ కణాలను తొలగించి ఆనెకాయలను తగ్గిస్తుంది. ఎలా వాడాలి- విటమిన్ ఇ నూనెను సమస్య ఉన్నచోటంతా రాయండి. -మీ పాదాలను సాక్స్ తో కవర్ చేసి రాత్రంతా ఆ నూనెను అలానే ఉండనివ్వండి. -వారానికి 4-5 సార్లు ఈ చిట్కాను పాటించి వేగవంతమైన ఫలితాలు పొందండి. 2. ఓట్ మీల్ ఓట్ మీల్ మృతకణాలను, ఆనెకాయలను చక్కగా తొలగించటంలో సాయపడే సహజ పదార్థం. ఎలా వాడాలి- మీ పాదాలను గోరువెచ్చని నీరున్న టబ్ లో నానబెట్టండి. -4-5 నిమిషాల తర్వాత కొంచెం ఉడకబెట్టిన ఓట్ మీల్ ను సమస్య ఉన్నచోట రాయండి. -ఒక 10 నిమిషాల పాటు రుద్దండి, తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయండి. 3. బాదం నూనెమంచిశక్తి ఉన్న బాదం నూనె చర్మం పొరల్లోకి ఇంకి పేరుకున్న మృతకణాలు, కలుషితాలను తొలగిస్తుంది. ఇలా ఆనెకాయలు తొలగిపోతాయి. ఎలా వాడాలి-బాదం నూనెను సమస్య ఉన్నచోటంతా రాయండి. -మీ పాదాలను కవర్ చేసి రాత్రంతా అలా వదిలేయండి. -ఈ చిట్కాను ప్రతిరోజూ పాటించి చిరాగ్గా ఉండే ఆనెకాయలను తగ్గించుకండి. 4. ఆలోవెరా జెల్ ఈ వైద్యలక్షణాలున్న జెల్ లో యాంటీఆక్సిడెంట్లు నిండుగా ఉండి, పాదాలపై వచ్చే ఆనెకాయలను తొలగించి చర్మాన్ని మెత్తగా మారుస్తుంది. ఎలా వాడాలి-తాజా ఆలోవెరా జెల్ ను సమస్య ఉన్నచోటంతా రాయండి. - ఒక గంట పాటు అలానే ఉంచేసి గోరువెచ్చని నీటితో కడిగేయండి. - ఈ జెల్ ను రోజుకి 2-3సార్లు వాడి ఆనెకాయలకు మంచి ఫలితాలను పొందండి. 5. ఉల్లిపాయఉల్లిపాయలో ఉండే ఎక్స్ ఫోలియేటింగ్ ఏజెంట్లు చర్మంపై మురికిని తొలగించి, మీ పాదాలపై గట్టి, కఠినమైన చర్మాన్ని మెత్తగా మార్చి ఆనెకాయలను తగ్గిస్తుంది. ఎలా వాడాలి-గోరువెచ్చని నీటితో చిన్న టబ్ ను నింపి 4-5 చెంచాల ఉల్లిరసాన్ని వేయండి. - మీ పాదాలను ఆ టబ్ లో 15-20 నిమిషాల పాటు నానబెట్టండి. -అయ్యాక, పాదాల క్రీమ్ ను రాసి మంచి ఫలితాలను పొందండి. -ఈ చిట్కాను వారంలో 2-3సార్లు పాటించండి. 6. ఆముదపు నూనెగట్టిపడిన చర్మాన్ని మెత్తగా మార్చే మరో అద్భుతమైన పదార్థం ఆముదపు నూనె. ఇది చూడటానికి బాగోని ఆనెకాయలను తొలగించటంలో సాయపడుతుంది. ఎలా వాడాలి-ఆముదపు నూనెను సమస్య ఉన్న ప్రదేశంలో నెమ్మదిగా రాసి రాత్రంతా అలా వదిలేయండి. -మరునాడు పొద్దున గోరువెచ్చని నీటితో కడిగేయండి. -ఈ పద్ధతిని వారంలో 4-5 సార్లు ప్రయత్నించి వేగవంతమైన ఫలితాలను చూడండి. 7. వంట సోడామృతచర్మకణాలను, చర్మంపై కలుషితాలను తొలగించటానికి చాలామందికి ఇష్టమైనది వంటసోడా. వంటసోడా మీ పాదాలపై మొండిగా ఉండే ఆనెకాయలకి గుడ్ బై చెప్పటానికి మంచి ఇంటి చిట్కా. ఎలా వాడాలి-1 చెంచా వంటసోడాను 1 చెంచా నీటితో కలిపి మెత్తని పేస్టును తయారుచేయండి. -ఈ పేస్టును సమస్య ఉన్నచోటంతా పూసి, 10-15 నిమిషాలు అలా వదిలేసి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయండి. -మంచి ఫలితాల కోసం ఈ చిట్కాను వారంలో 2-3సార్లు వాడండి.

పోషకాల నిధి ఆపిల్ తినుటకు అనువైన సమయం ఇదే?

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): రోజుకొక యాపిల్, డాక్టర్ ని దూరంగా ఉంచుతుంది అని మన పెద్దవారు ఎప్పుడూ చెప్తుంటారు. అంత గొప్ప వ్యాధినిరోధక లక్షణాలు కలిగి ఉన్న పండు యాపిల్. కానీ దీనిని రోజులో ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకోవడం కుదరదు. అలా వేళ కాని వేళల్లో తీసుకోవడం మూలం గా ఫలితాల కన్నా దుష్ప్రభావాలే ఎక్కువ ఉంటాయి. దీనికి మన ఆయుర్వేదం ఏపండును ఏసమయంలో తీసుకుంటే దానియొక్క ఉపయోగాలను గరిష్టంగా పొందగలమో వివరించింది. వీటిలో భాగంగానే యాపిల్ కు కూడా కొన్ని నిర్దిష్టమైన సమయం ఉంది. పగటి వేళల్లో ఆపిల్ ఉత్తమం: చాలా అధ్యయనాలు ఆపిల్ ని పగటి వేళల్లో తీసుకోవడం ఉత్తమం అని చెప్తున్నాయి. దీనికి ప్రధానకారణం దీని తొక్కలో అధికశాతంలో ఉన్న పెక్టిన్ మరియు పీచుపదార్థాలు. ఎక్కువ శాతం ప్రజలు అజీర్ణం, నిద్రలేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కోవడంతో పాటు ఆలస్యంగా భోజనం చెయ్యడం వంటివి చేస్తుంటారు. వీరికి ఆపిల్ జీర్ణం అవడానికి సమయం తీసుకుంటుంది. కావున పగటివేళల్లో ఈ పండు తీసుకోమని ప్రాధమికంగా నిర్దేశించబడినది. పైగా పగటి వేళల్లో తీసుకోవడం మూలంగా ప్రేవులు ఉద్దీపనకు గురయ్యి మిగిలిన పండ్లకంటే అద్భుతమైన ఫలితాలను ఇస్తాయి. పెక్టిన్ : ఇందులో ఉన్న పెక్టిన్ అను పదార్థం పెద్దపేగులో ఉన్న లాక్టిక్ యాసిడ్ ఆమ్లం ను పెంచడంలో మరియు రక్షించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీని కారణన జీర్ణ వ్యవస్థ మెరుగుపడి ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది. పైగా ప్రేవుల్లోని విషతుల్య కాన్సర్ కారకాలను తొలగిస్తుంది. దీనికారణంగా పెద్ద ప్రేవు కాన్సర్(ఇనీర్రీనీని ఇజీనిఇవతీ) లాంటి రోగాలు రాకుండా అడ్డుకుంటుంది. ఈ కొలన్ కాన్సర్ అత్యంత ప్రమాదకరమైనది, దీనిని కొలనోస్కోపీ పరీక్ష ద్వారా మాత్రమే కనుక్కోవడానికి సాధ్యం అవుతుంది. కాని రోజూవారి ఆహార నియమాలలో ఆపిల్ ని భాగం చెయ్యడం ద్వారా దీనిని అడ్డుకోవచ్చని అధ్యయనాల సారాంశం. సాయంత్రం వేళ ఆపిల్ తినడం మంచిదేనా? : పగలు జీర్ణవ్యవస్థకు అనుకూలంగా ఉండే ఆపిల్, సాయంత్ర సమయాల్లో తినడం వలన ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. పెద్ద ప్రేవుల పని తీరు పై భారాన్ని పెంచే అవకాశం ఉంది. అనగా రాత్రివేళల్లో ప్రేవుల్లోని ఆపిల్ నుండి వచ్చే వాయువుల ప్రభావం వలన అతి తక్కువ సమయంలోనే అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉంది. కావున సాయంత్రం వేళల్లో ఆపిల్ తినకపోవడమే మంచిది అని చెప్తున్నారు. నీతీణజీనితిఇ జీఇతిట ప్రభావము: ఆపిల్ తినడం మూలంగా ఆపిల్ లో సహజసిద్ధంగా ఉండే సేంద్రీయ ఆమ్లాలు కడుపులోని ఆమ్లాల స్థాయిని పెంచడంలో దోహదం చేస్తుంది. ఇది ప్రేవుల కదలికలో సహాయం చేస్తుంది. కాని సాయంత్రం వేళల్లో తీసుకోవడం మూలంగా ఆమ్లాల స్థాయి పెరిగి కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తవచ్చు. కావున ఆపిల్ ఎప్పుడూ పగటివేళల్లో మాత్రమే తీసుకోవలసినదిగా ఆయుర్వేదంలో చెప్పబడినది. ఆపిల్ తినడం వల్ల ప్రయోజనాలు: పగటివేళల్లో ఆపిల్ ను

బిజినెస్

26 శాతం పెరిగిన ఎల్ఐసీ ప్రీమియం వసూళ్లు

న్యూఢిల్లీ : ఈ ఏడాది మార్చిలో ప్రభుత్వ రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) మొత్తం ప్రీమియం వసూళ్లు రూ.36,300.62 కోట్లుగా నమోదయ్యాయి. 2023 మార్చిలో వసూలైన రూ.28,716.23 కోట్లతో పోలిస్తే ఇది 26.41% ఎక్కువ. ఎల్ఐసీ తర్వాత ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రీమియం వసూళ్ల వృద్ధి 24.76 శాతంగా ఉంది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 12.58% వృద్ధి నమోదుచేసింది. మరోదిగ్గజ బీమా సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రీమియం వసూళ్లలో 20.05% క్షీణత చవిచూసింది. 2024 మార్చికి ప్రీమియం వసూళ్ల పరంగా ఎల్ఐసీకి 58.87% మార్కెట్ వాటా ఉంది. పన్ను మినహాయింపుల కోసం వినియోగదారులు బీమా పాలసీలు తీసుకోవడంతో, మార్చిలో బ్రీమా సంస్థల ప్రీమియం వసూళ్లలో వృద్ధి నమోదైందని లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తెలిపింది. గత నెలలో ఎల్ఐసీ గ్రూప్ వార్షిక రెన్యూవబుల్ ప్రీమియం 200.62%, గ్రూప్ ప్రీమియం 47.17% దూసుకెళ్లాయి. 2023-24లో గ్రూప్ వార్షిక రెన్యూవబుల్ ప్రీమియం 140.51% వృద్ధితో రూ.843.99 కోట్ల నుంచి రూ.2,029.88 కోట్లకు చేరింది.

మెటాలో ఏఐ ఫీచర్స్.

ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో అడుగుపెట్టింది. వాట్సప్, ఫేస్‌బుక్, మెసెంజర్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలకు తన మెటా ఏఐని ఇంటిగ్రేట్ చేసింది. లాలామా 3 లార్జ్ లాంగ్వేజ్ మోడల్ ఆధారంగా పని చేస్తుంది. దీంతో చాట్‌జీపీటీ తరహాలో మెటా ఏఐ చాట్‌బాట్ ఏ ప్రశ్నకైనా చిటికెలో సమాధానం రాబట్టొచ్చు. అంతేకాదు వాట్సప్‌లో ఇకపై ఏఐ సాయంతో రియల్‌టైమ్ ఇమేజులను రూపొందించొచ్చని మెటా చెబుతోంది. మరోవైపు తమ వేదికలపై అందిస్తున్న మెటా ఏఐని మరిన్ని దేశాలకు విస్తరిస్తున్నట్లు మెటా తెలిపింది. మన దేశంలోనూ కొందరు యూజర్లకు ఈ ఫీచర్ దర్శనమిస్తోంది. వాట్సప్ చాట్ మెనూలో వివిధ రంగులతో కూడిన వృత్తాకారంలో మెటా ఏఐ ఐకాన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేస్తే 'ఆస్క్ మెటా ఏఐ ఎనీథింగ్' అంటూ ఓ పాప్‌అప్ ఓపెన్ అవుతుంది. కంటిన్యూపై క్లిక్ చేస్తే మెటా ఏఐతో చాట్ మెనూ ఓపెన్ అవుతుంది. ఈ చాట్ మెనూలో వివిధ అంశాలకు సంబంధించిన చాట్‌జీపీటీ తరహాలో ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. రానున్న రోజుల్లో ఈ ఫీచర్ అందరికీ అందుబాటులోకి రానుంది.

భారత వస్త్ర ఎగుమతులు తిరోగమనం

ఎక్స్‌పోర్టర్స్ ఆందోళన

న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో భారత వస్త్ర ఉత్పత్తులు వెలవెల పోతున్నాయి. వరుసగా రెండో ఏడాదిలోనూ టెక్స్‌టైల్ ఎగుమతులకు డిమాండ్ తగ్గింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లోనూ వస్త్ర ఎగుమతులు తిరోగమనాన్ని చవి చూశాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తలు వస్త్ర రంగాన్ని దెబ్బతీస్తున్నాయి. మరోవైపు ప్రపంచ దేశాల ఉత్పత్తులతో పోటీ పడేలా భారత్ ఈ రంగానికి మద్దతును ఇవ్వడం లేదనేది ఆ రంగం పారిశ్రామిక వర్గాల ప్రధాన విమర్శ. గడిచిన 2023-24లో టెక్స్‌టైల్ ఎగుమతులు 34.4 బిలియన్ డాలర్ల (రూ.2.86 లక్షల కోట్లు)కు పరిమితమయ్యాయి. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే ఒక్క బిలియన్ డాలర్లు (రూ.83వేల కోట్లు)లేదా 3 శాతం పతనాన్ని చవి చూశాయి. ముఖ్యంగా 2021-22లోని 41 బిలియన్ డాలర్ల (రూ.3.41 లక్షల కోట్లు)ఎగుమతులతో పోల్చితే గతేడాది 16.3 శాతం క్షీణత చోటు చేసుకుందని టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ కథనంలో వెల్లడించింది. టెక్స్‌టైల్ రంగంలోకి పత్తినూలు, బట్టలు, తయారు చేసిన వస్తువులు, చేనేత ఉత్పత్తులు వస్తాయి. 2023-24లో పత్తి నూలు ఎగుమతులు మాత్రం 740 మిలియన్ డాలర్లకు పెరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన నిర్యాట్ పోర్టల్ డేటా వెల్లడించింది. మొత్తం వస్త్ర ఎగుమతుల్లో ఉత్తర అమెరికాకు 11 బిలియన్ డాలర్లు, ఆ తర్వాత యూరప్‌కు 10 బిలియన్ల, పశ్చిమాసియా, నార్త్ ఆఫ్రికాకుకు కలిపి 4 బిలియన్ల ఎగుమతులు నమోదయ్యాయి. "మొత్తం పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. ముఖ్యంగా ప్రపంచంలోని కొన్ని

ప్రాంతాలలో నెలకొన్న మాంద్యంతో వినియోగదారుల విశ్వాసం తగ్గింది. ఎర్ర సముద్ర సంక్షోభం కారణంగా సముద్ర సరుకు రవాణా దాదాపు 100 శాతం పెరిగింది. ఎయిర్ కార్గో ద్వారా సరుకులను రవాణా చేయాలనే డిమాండ్ కారణంగా విమాన సరుకులు 200 శాతం వరకు పెరిగాయి. కాగా.. గడిచిన రెండు ఆర్థిక సంవత్సరాల్లోనూ ఎగుమతుల తగ్గుదల చోటు చేసుకోవడాన్ని సరిదిద్దుకోవాల్సి ఉంది." అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఒ) వైస్ ప్రెసిడెంట్ ఇస్రార్ అహ్మద్ అన్నారు. మొత్తం వస్త్ర ఎగుమతుల్లో 42 శాతం వాటా కలిగిన రెడీమేడ్ వస్త్రాల విభాగంలో 10 శాతం పతనం చోటు చేసుకుంది. వస్త్ర ఎగుమతుల్లో కీలక వాటా కలిగిన తిరుపూర్ పరిశ్రమలు కరోనా నాటి కంటే గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని తిరుపూర్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ రాజా ఎం షన్ముగం అన్నారు.

నెస్లే ఉత్పత్తుల్లో అధిక చక్కెరపై దర్యాప్తు

న్యూఢిల్లీ : నెస్లే ఇండియా భారత్‌లో విక్రయించే బేబీ ఉత్పత్తుల్లో అధిక చక్కెర శాతం వుందన్న వార్తలను పరిగణనలోకి తీసుకొని తక్షణమే దర్యాప్తు చేపట్టాలని, ఆ కంపెనీపై తగిన చర్యలు తీసుకోవాలని భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ)ను కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ మేరకు ఎఫ్ఎస్ఎస్ఎఐ సిఇఓ కమలా వర్ధనరావుకు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే లేఖ రాశారు. నెస్లే కంపెనీ భారత్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో విక్రయించే బేబీ సెరిలాక్ ఉత్పత్తుల్లో నిర్దేశిత ప్రమాణాలకంటే అదనంగా 2.7 గ్రాములు) చక్కెరను అధికంగా కలుపుతోందని స్విట్జర్లాండ్‌కి చెందిన దర్యాప్తు సంస్థ 'పబ్లిక్ ఐ' ఒక నివేదికను ప్రచురించింది. జర్మనీ, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి ఇతర దేశాల్లో మాత్రం ఇటువంటి పరిస్థితి లేదని, నెస్లే ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించింది. అధిక మోతాదులో చక్కెర ఉన్న పదార్థాలు తినడం వల్ల పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఊబకాయం వంటి రుగ్మతలకు దారితీస్తుందని 'పబ్లిక్ ఐ' హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది.

స్పోర్ట్స్

'ధోని చాలా ఆకలితో ఉన్నాడు..

ఆపడం ఎవరి తరం కాదు'

ఐపీఎల్-2024లో చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోని మరోసారి మెరుపులు మెరిపించాడు. ఈ మెగా లీగ్‌లో భాగంగా శుక్రవారం ఏక్నా స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో ధోని క్విక్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖరిలో క్రీజులోకి వచ్చిన ధోని బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడ్డాడు. కేవలం 9 బంతుల్లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 28 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఏడాది సీజన్‌లో ఇప్పటివరకు 5 సార్లు బ్యాటింగ్‌కు వచ్చిన ధోని.. అన్ని మ్యాచ్‌ల్లోనూ నాటౌట్‌గా నిలవడం గమనార్హం. ఈ క్రమంలో ధోనిపై ఆసీస్ మాజీ క్రికెటర్ టామ్ మూడీ ప్రశంసల వర్షం కురిపించాడు. 42 ఏళ్ల వయస్సులోనూ ధోని సూపర్ ఫిట్‌నెస్‌తో ఉన్నదాని మూడీ కొనియాడాడు. 42 ఏళ్ల వయస్సులోనూ ధోని చాలా ఫిట్‌గా ఉన్నాడు. అతడు చాలా ఫోకస్‌గా, ఇంకా ఏదైనా సాధించాలనే తపనతో ఉన్నాడు. అతడిని ఆపడం తరం కాదు. ధోనిలో మరో విషయం మనం మెచ్చుకోక తప్పదు. ఐపీఎల్‌కు ముందు అతడు ఎటువంటి క్రికెట్ ఆడటం లేదు. అటువంటిది నేరుగా వచ్చి ఈ మెగా టోర్నీలో ధోని అదరగొడుతున్నాడు. ఇది అందరికి సాధ్యం కాదు. అది ధోని

ఒక్కడికే సాధ్యమని ఈఎస్‌పీన్ క్రిక్ ఈన్‌ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మూడీ పేర్కొన్నాడు. కాగా ఈ మ్యాచ్‌లో సీఎస్‌కేపై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

టిమ్ డేవిడ్, కీరన్ పోలార్డ్‌కు మ్యాచ్ ఫీజులో ఫైన్

ముంబై: ముంబై ఇండియన్స్ బ్యాటర్ టిమ్ డేవిడ్, బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్‌కు.. మ్యాచ్ ఫీజులో 20 శాతం ఫైన్ వేశారు. ఏప్రిల్ 18వ తేదీన పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్(%ఖూలా% 2024)లో ఆ ఇద్దరూ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడినట్లు తెలుస్తోంది. ముంబై జట్టు సభ్యులు, సపోర్ట్ సిబ్బంది.. ఓ రివ్యూ విషయంలో బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు అక్రమ రీతిలో సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ఘటనకు చెందిన వీడియో వైరల్ కావడంతో డేవిడ్, పోలార్డ్‌లకు జరిమానా వేశారు. డేవిడ్, పోలార్డ్ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.20 చట్టాన్ని అతిక్రమించారని,అందుకే ఆ ఇద్దరికీ మ్యాచ్‌ఫీజులో 20 శాతం జరిమానా విధించినట్లు ఓ రిలీజ్‌లో తెలిపారు. ఆ మ్యాచ్ 15వ ఓవర్‌ను హర్షదీప్ సింగ్ వేశాడు. ఆఫ్ స్టంప్‌పై వేసిన ఆ బంతి .. దూరంగా వెళు ్తన్నట్లు అనిపించింది. ఆ సమయంలో 67 పరుగుల వద్ద సూర్య బ్యాటింగ్ చేస్తున్నాడు. ముంబై జట్టు ప్రధాన కోచ్ మార్క్ బౌచర్.. బ్యాటర్ సూర్య వైపు చూస్తూ వైడ్ అని సంకేతం ఇచ్చాడు. అతను ఇచ్చిన సంకేతం ఆధారంగా డేవిడ్, పోలార్డ్‌లు కూడా రివ్యూ తీసుకోవాలని సూర్యను కోరారు. అయితే ఇదంతా టీవీ కెమెరాలకు చిక్కింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు ఓటమి పాలైంది.

టీ20 ప్రపంచకప్ జట్టును ప్రకటించేది ఎప్పుడంటే..?

ఛాన్స్ దక్కేదెవరికో..?

ఈ ఏడాది ఐఐసీ టీ20 వరల్డ్ కప్ జరుగనున్నది. ప్రస్తుతం కొనసాగుతున్న ఐపీఎల్-2024 తర్వాత భారత్ జట్టు మెగా ఈవెంట్‌లో పాల్గొనున్నది. అయితే, జూన్ 2 నుంచి మొదలవనున్నది. అయితే, టోర్నీకి సంబంధించి మే 1న ఆటగాళ్ల జాబితాను పంపాల్సి ఉంది. భారత జట్టు ఎంపికపై ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. టీమ్ సెలక్షన్ కోసం కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మధ్య సమావేశం జరిగినట్లు సమాచారం. టీ20 ప్రపంచకప్‌కు సంబంధించిన పేర్లను చర్చించినట్లు పలు నివేదికలు తెలిపాయి. అయితే, ఈ ఊహాగానాలను కెప్టెన్ రోహిత్ శర్మ కొట్టిపడేశాడు. తాజాగా మరో వార్త బయటకు వచ్చింది. టీ20 ప్రపంచకప్ జట్టు కోసం రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కర్‌తో ఈ నెల 27న సమావేశమయ్యే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఆ తర్వాత సెలెక్టర్లు తర్వాత జట్టును ప్రకటిస్తారని తెలుస్తున్నది.

ఢిల్లీకి రోహిత్ శర్మ

ఐసీసీకి మే ఒకటి వరకు 15 మంది ఆటగాళ్ల జాబితాను ఎంపిక చేసేందుకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఢిల్లీలో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలస్తున్నది. 27న భేటీ జరుగకపోతే మరుసటి రోజునే ఢిల్లీలో సమావేశమయ్యే అవకాశాలున్నాయని సమాచారం. ముంబయి ఇండియన్స్ 27న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ ఆడాల్సింది. ప్రస్తుతం సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగర్కార్ విదేశాలకు వెళ్లాడు. 27న జరిగే భేటీ కోసం నేరుగా ఢిల్లీకి చేరుకుంటాడని సమాచారం. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ ఎంపిక దాదాపు ఖాయమని తెలుస్తున్నది. అదే సమయంలో రోహిత్‌కి ఓపెనింగ్ పార్ట్‌నర్ ఎవరికి ఛాన్స్ ఎవరనేది సందేహాస్పదంగా మారింది. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌లో ఎవరికి అవకాశం దక్కుతుందో వేచి చూడాల్సిందే.

రోహిత్‌తో ఇన్నింగ్స్‌ను ప్రారంభించేది ఎవరు?

ప్రస్తుతం ఐపీఎల్‌లో యశస్వీ జైస్వాల్ ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు. అదే సమయంలో శుభ్‌మన్ గిల్ ప్రదర్శన చెప్పుకోవాల్సినంతగా ఏమీ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో విరాట్, రోహిత్ ఓపెనింగ్స్ చేస్తే ఎలా ఉంటుందనే చర్చ సైతం జోరుగా సాగుతోంది. అదే సమయంలో శుభ్‌మన్-యశస్విలలో ఒకరు బ్యాకప్ ఓపెనర్‌గా తీసుకునే అవకాశం ఉన్నది. ఈ పరిస్థితుల్లో నాలుగో స్థానంలో కేఎల్ రాహుల్, శివమ్ దూబే, రింకూ సింగ్ ఎవరో ఒకరికి అవకాశం లభించే ఛాన్స్ ఉంది. సూర్యకుమార్ మూడో స్థానంలో ఆడటం దాదాపు ఖాయమైనట్లు తెలుస్తున్నది. అదే సమయంలో రిషబ్ పంత్ ఐదు స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే ఛాన్స్ ఉంది. హార్దిక్ పాండ్యా ఫామ్ సైతం సెలక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటి వరకు పాండ్యా తన ప్రదర్శనతో ఆకట్టుకోలేకపోయాడు. ఆరో స్థానంలో పవర్ హిట్టర్‌కు.. ఏడో స్థానంలో జడేలా, హార్దిక్ ఎనిమిదో స్థానంలో తీసుకోవచ్చని.. మిగతా మూడు స్థానాల్లో బూమ్రాతో పాటు అవేశ్ ఖాన్, సిరాజ్, అర్షదీప్ సింగ్ పోటీపడుతున్నారు.

సినిమా

బీజేపీ ఆ విషయంలో వెనకడుగేయదు

జైపూర్: కాంగ్రెస్ పార్టీ వెనకబడిన తరగతులకు వ్యతిరేకమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. రాజస్థాన్‌లోని కోటా లోక్‌సభ ఎంపీ అభ్యర్థి ఓం బిర్లాకు మద్దతుగా జరిగిన ఎన్నికల ర్యాలీలో షా ప్రసంగించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను విపక్షాలు తొలగించాలని కోరుతున్నప్పటికీ.. బీజేపీ ఎట్టిపరిస్థితుల్లో వాటిని తొలగించదన్నారు.

"ప్రధాని నరేంద్ర మోదీ ఓబీసీ వర్గానికి చెందినవారు. వెనుకబడిన తరగతుల కోసం బీజేపీ అనేక పథకాలు అమలు చేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ కోరినా.. మేం అలా చేయం. ఇది మోదీ గ్యారంటీ. కాంగ్రెస్ వెనుకబడిన తరగతులను (ఓబీసీ) వ్యతిరేకించే పార్టీ. అప్పటి యూపీఏ ప్రభుత్వం మండల్ కమిషన్ నివేదికను అమలు చేయలేదు. రిజర్వేషన్లపై పార్లమెంటులో చర్చ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ రెండున్నర గంటల పాటు దానికి వ్యతిరేకంగా మాట్లాడారు. వెనుకబడిన కమిషన్‌కు రాజ్యాంగ గుర్తింపు కల్పించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలు ప్రతి మూడు నెలలకోసారి విదేశాలకు విహారయాత్రలకు వెళ్తారు. ప్రియాంక గాంధీ ఎన్నికలున్నాయనే కారణంతో థాయ్‌లాండ్ నుంచి తిరిగి వచ్చారు. వారికి దేశ ప్రజలపై ప్రేమ ఎక్కడిది. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉగ్రవాదులు చొరబడి దాడులు చేసేవారు. బీజేపీ హయాంలో ఒక్క ఉగ్రదాడి జరిగిన దాఖలాలు లేవు. దేశంలోని అన్ని కేంద్ర సంస్థల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషిచేశాం. ప్రపంచవ్యాప్తంగా దేశ గౌరవాన్ని మోదీ పెంచారు. మా హయాంలో కమ్మరి, టైలర్లు, వడ్రంగులు, పడవలు తయారు

చేసే వారు.. ఇతర చేతి వృత్తుల వారికి ఆర్థిక సాయం అందించేందుకు రూ.13,000 కోట్లు వెచ్చించి నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి పథకాలతో అనుసంధానం చేశాం. గత 10 ఏళ్లలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాం. ఈవీఎంపై కమలం గుర్తు బటన్‌ను గట్టిగా నొక్కండి. తద్వారా ఇటలీలో షాక్‌లు ఉద్భవించాలి. రాజస్థాన్‌లో బీజేపీ 25 సీట్లు సాధించబోతోంది. మేం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీజేపీని గెలిపిస్తాయి" అని షా పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే...

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తే.. నిషేధిత సంస్థలు పాపులర్ ఫ్రెంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) వంటి సంస్థలు పునరజ్జీవనం పొందుతాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆందోళన వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని.. దీంతో పీఎఫ్ఐ సంస్థకు రాజస్థాన్‌లోని కోట కేంద్రంగా మారిందని ఆరోపించారు. అదే బీజేపీకి ఓటు వేసి ఉంటే ఆ సంస్థను నామరూపాలు లేకుండా చేసేవాళ్లమన్నారు. శనివారం రాజస్థాన్ కోటాలో విజయ్ సంకల్ప్ మహాసమ్మేళనంలో అమిత్ షా ప్రసంగించారు. కేరళలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.. పీఎఫ్ఐపై నిషేధం ఎత్తి వేస్తామని ఆ పార్టీ చెప్పిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి నిరోధక పార్టీ అని ఆయన అభివర్ణించారు. పీఎఫ్ఐపై కేంద్రం నిషేధం విధించడాన్ని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ స్వాగతించిందని తెలిపారు. అలాగే ఈ తరహా చర్యలే ఆరెఎస్ఎస్‌పై తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరిందన్నారు. ఇటువంటి నేపథ్యంలో ఓటు వేసే ముందు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అయితే మీ ముందు రెండు ఆప్షన్లు ఉన్నాయన్నారు. ఒక వైపు ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారని తెలిపారు. ఆయన దేశం కోసం గత 23 ఏళ్లుగా అంకిత భావంతో పని చేస్తున్నారని గుర్తు చేశారు. మరోవైపు రాహుల్ గాంధీ ఉన్నారని చెప్పారు. అయితే ఆయన చాలా కాలంగా రాజకీయాల్లో ఉన్నారని.. కానీ ప్రతి సారి ఆయన విఫలమవుతూ వస్తున్నారన్నారు. రాజస్థాన్‌లో తొలి దశ పోలింగ్ భాగంగా 12 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయని.. అవన్నీ బీజేపీ ఖాతాలోనే పడతాయన్నారు. అయితే మూడోసారి మోదీ ప్రధాని పీఠాన్ని అధిష్టించేందుకు రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులనే గెలిపించాలని ఆ రాష్ట్ర ప్రజలకు అమిత్ షా పిలుపు నిచ్చారు. ఇక రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్‌పై అమిత్ షా విమర్శలు గుప్పించారు. తన కుమారుడు వైభవ్ గెహ్లాట్ కోసం ఎన్నికల ప్రచారానికి వెళ్లి ఇరుక్కుపోయాడని ఆరోపించారు. అయితే జలోర్ లోక్ సభ స్థానం నుంచి బరిలో దిగిన వైభవ్ గెహ్లాట్ భారీ ఓట్ల తేడాతో ఓటమి పాలవుతున్నారని అమిత్ షా ప్రకటించారు.

అక్కడ ఎవరూ ఓటు వేయలేదు.. ఎందుకో తెలిస్తే షాకవుతారు!

సార్వత్రిక ఎన్నికల మొదటి దశ ఓటింగ్ పూర్తయింది. శుక్రవారం 21 రాష్ట్రాల్లో 102 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్ల ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ లోక్‌సభ నియోజకవర్గంలోని ఒక గ్రామంలోని ప్రజలు ఓటు వేయనేలేదు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ లోక్‌సభ నియోజకవర్గం లోని మారుమూల గ్రామ ప్రజలకు మావోయిస్టులు ఎన్నికలను బహిష్కరించాలని ఎవరూ ఓటు వేయకూడదని హెచ్చరించారు. అయినప్పటికీ ప్రజలు వీటిని లెక్క చేయకుండా ఓటు హక్కును వినియోగించుకున్నారు. కానీ బీజాపూర్ సమీపంలోని సుక్మా జిల్లాలో ఉన్న పువర్తి, మావోయిస్టులకు బలమైన స్థావరం. ఇది నక్సల్ నేత హిడ్మాకు చెందింది. బస్తర్ లోక్‌సభ స్థానంలో మొత్తం 67.56 శాతం ఓటింగ్ నమోదైంది. అయితే పువర్తి గ్రామంలో పోలింగ్ రోజున ఓటర్లు ఎవరూ ఓటు హక్కును వినియోగించుకోలేదు. గ్రామస్థులు నక్సలైట్లకు భయపడటం వల్ల ఓటు వేయలేదని అధికారులు భావిస్తున్నారు. పువర్తి, టేకల్‌గుడియం, జోనగూడ గ్రామాలకు సంబంధించిన పోలింగ్ బూత్‌ను పువర్తికి దాదాపు 20 నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న

సిల్గర్ గ్రామంలో ఏర్పాటు చేశారు. పువర్తి బూత్‌లో మొత్తం 547 మంది ఓటర్లు ఉండగా, పువర్తి గ్రామానికి చెందిన వారు ఒక్కరు కూడా ఓటు వేయడానికి రాలేదు.

వయనాడ్‌లో రాహుల్ గాంధీ ఓటమి ఖాయం

ముంబై : లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత, కేరళ వయనాడ్ కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి రాహుల్ గాంధీ ఓడిపోతారని,ఆ తర్వాత సురక్షితమైన సీటు వెతుక్కోవాలని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శనాస్త్రాలు సంధించారు.

మహారాష్ట్రలోని నాందేడ్‌లో నాందేడ్, హింగోలి లోక్‌సభ స్థానాల బీజేపీ అభ్యర్థుల తరుపున మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ.. విశ్వసనీయ సమాచారం మేరకు లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్ ఎన్డీయే కూటమికి అనుకూలంగా జరిగినట్లు తెలుస్తోందని అన్నారు. మొదటి దశ పోలింగ్‌లో ఎన్డీయేకు ఏకపక్షంగా ఓట్లు పడినట్లు తెలుస్తోందన్నారు. "అమేథీలో గతంలో ఓడిపోయిన కాంగ్రెస్ యువరాజు.. వయనాడ్‌లోనూ ఓడిపోనున్నారు. విపక్ష ఇండియా కూటమికి చెందిన కొందరు నేతలు(సోనియా గాంధీ) లోక్ సభను వదిలి, రాజ్యసభకు వెళ్లిపోతున్నారు. వారికి ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం లేదు. గత కాంగ్రెస్ హయాంలో జరిగిన పాలనా పరమైన సమస్యలు చక్కదిద్దేం దుకు పదేళ్లు

పట్టింది. దేశానికి ఇంకా ఎంతో చేయాల్సింది ఉంది. ఇండియా కూటమి అవినీతి అక్రమాలను కాపాడుకోవ డానికి కలిసి వచ్చిన స్వార్థపరుల గుంపు" అని మోదీ అన్నారు.

అప్పుడు అమోథీ.. ఇప్పుడు వయనాడ్

అంతేకాదు గతంలో అమోథీలో ఓడిపోయిన యువరాజు (రాహుల్ గాంధీ) త్వరలో వయనాడ్‌లో ఓడిపోతారని అన్నారు. ఏప్రిల్ 26 తర్వాత గెలుపొందే స్థానంపై దృష్టి సారించాలని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీని ఉద్దేశిస్తూ.. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం లేకనే పలువురు 'ఇండియా కూటమి' నేతలు రాజ్యసభకు వెళ్తున్నారని అన్నారు.

ప్రతిపక్ష కూటమి స్వార్థపరుల గుంపుగా

ప్రతిపక్ష కూటమి తమ అవినీతి అక్రమాలను కాపాడుకోవడానికి కలిసి వచ్చిన స్వార్థపరుల గుంపుగా మోదీ అభివర్ణించారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'ఓటు వేయడం ద్వారా మీరే దేశ భవిష్యత్తును నిర్ణయించిన వారవుతారు. నేను ప్రతిపక్షాల పార్టీ కార్యకర్తల మనోధైర్యాన్ని పెంచాలనుకుంటున్నాను. ఎందుకంటే మీరు (ప్రతిపక్ష నాయకులు) ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయం. మీకు మళ్లీ అవకాశం వస్తుంది. ఎన్నికల్లో ఓటు వేసేలా ఓటర్లను ప్రోత్సహించాలని ప్రధాని మోదీ కోరారు.

ప్రజలు తమ ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవద్దు

ఎందుకో తెలీదు కానీ.. తమకు ఓటు హక్కు ఉన్నప్పటికీ కొందరు దానిని వినియోగించరు. పోలింగ్ బూత్‌కి వెళ్లి ఓటు వేయరు. ఈ నేపథ్యంలోనే.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి సీజేఐ చంద్రచూడ్ ఓటర్లకు ఒక కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలో ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి.. ప్రజలు తమ ఓటు వేసే అవకాశాన్ని కోల్పోవద్దని ఆయన సూచించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం పౌరుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. 'లోక్‌సభ ఎన్నికలు-2024' కోసం ఎన్నికల సంఘం 'మై ఓట్ మై వాయిస్' అనే మిషన్‌ని తీసుకొచ్చింది. ఈ మిషన్ కోసం చంద్రచూడ్ ఒక వీడియో సందేశం పంపారు. "మనమంతా ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశపు పౌరులం. రాజ్యాంగం మనకు పౌరులుగా అనేక హక్కులను ఇచ్చింది. అలాగే.. మనపై విధించిన విధులను సైతం నిర్వర్తించాలని ఈ రాజ్యాంగం ఆశిస్తుంది. అందులో ప్రధానమైనది.. ఓటు వేయడం. దీనిని మనం సక్రమంగా

నిర్వర్తించాలి. బాధ్యతాయుతంగా ఓటు వేయాలని నేను ప్రతిఒక్కరినీ అభ్యర్థిస్తున్నాను. ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోవద్దు. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల కోసం ఐదు నిమిషాలు వెచ్చించలేరా? పదండి.. అందరూ కలిసి గర్వంగా ఓటు వేద్దాం" అని ఆ వీడియోలో చంద్రచూడ్ పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో భారత పౌరులదే ప్రధాన పాత్ర ఉంటుందని.. అందుకే 'ఇది ప్రజల ప్రభుత్వం, ప్రజలచే, ప్రజల కోసం' అని చెప్పబడుతుందని చంద్రచూడ్ చెప్పుకొచ్చారు. తొలిసారి ఓటరుగా తన ఓటు హక్కుని వినియోగించుకున్నప్పుడు.. తాను దేశ భక్తిలో ఉప్పొంగిపోయానని గుర్తు చేసుకున్నారు. తాను లాయర్‌గా ఉన్నప్పుడు ఓటు వేసే తన బాధ్యతని ఎప్పుడూ మరవలేదని.. తానెంత బిజీగా ఉన్నా ఓటు వేసేందుకు వెళ్లేవాడినని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన ఈ ఓటు హక్కు ఎంతో విలువైనదని అన్నారు. కాగా.. దేశంలో సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఏప్రిల్ 19వ తేదీన తొలిదశ పోలింగ్ ముగిసింది.

ఇండియన్ పీనల్ కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్, ఇండియన్ ఎవిడెన్స్ చట్టాల స్థానంలో కొత్త చట్టాలను కేంద్రం తీసుకువచ్చిన విషయం తెలిసిందే. కొత్తగా అమలులోకి వచ్చిన చట్టాలు నేర న్యాయంపై భారతదేశం చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను కొత్త యుగంగా మార్చాయన్నారు.

400 సీట్ల లక్ష్యం అంత ఈజీ కాదు..

ప్రధాని నరేంద్ర మోదీపై ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మరోసారి విరుచుకుపడ్డారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 400 కు పైగా సీట్లు కైవసం చేసుకుంటుందన్న ప్రధాని ప్రకటనను ఆయన ఖండించారు. సాగునీటి కుంభకోణానికి సంబంధించి ప్రధాని చేసిన ప్రకటనపైనా ఆయన మండిపడ్డారు. ఇందులో బాధ్యులెవరో తెలపాలన్నారు. ఈ కుంభకోణంపై విచారణ జరిపి, నిజానిజాలను ప్రజలకు చెప్పాలని శరద్ పవార్ డిమాండ్ చేశారు. ఇందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. నాగ్‌పూర్‌లోనే కాకుండా భోపాల్ సమావేశంలోనూ ప్రధాని మోదీ నీటి పారుదలతో పాటు రాష్ట్ర సహకార బ్యాంకు కుంభకోణంపై ఎన్‌సీపీ పార్టీని ఆరోపించారు. గత పదేళ్లల్లో ఏం చేశారో చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో మహావికాస్ అఘాడి, మహాయుతి మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. ఈ పొత్తులు, కూటములు రెండింటిలోనూ ఒక్కొక్కటి మూడు పార్టీలు ఉన్నాయి. మహావికాస్ అఘాడిలో సీట్ల కేటాయింపు ఫార్ములా 22, 16, 10. ఇందులో ఠాక్రే నేతృత్వంలోని శివసేనకు 22, కాంగ్రెస్‌కు 16, శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీకి 10 సీట్లు వచ్చాయి. ఎన్‌సీపీకి ఎందుకు తక్కువ సీట్లు వచ్చాయన్న ప్రశ్నపై స్పందించిన పవార్ తమ పార్టీ టార్గెట్ లోక్ సభ కాదని, అసెంబ్లీ అని అన్నారు.

ఈ లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడి 50 శాతం సీట్లు గెలుచుకుంటుందని శరద్ పవార్ అశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఎక్కువ సీట్లు సాధించి, ఎక్కువ సంఖ్యలో మిత్రపక్షాలను లోక్‌సభకు పంపడమే తమ లక్ష్యం అని తెలిపారు.

అమెరికాలో హెచ్5ఎన్1 కలకలం



ఆవు పాలల్లో బర్డ్ ఫ్లూ వైరస్ అధిక సాంద్రతలో గుర్తించడం ఆందోళన రేపింది. దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా స్పందించింది. అమెరికాలోని ఆవు పాలలో హెచ్5ఎన్1 వైరస్ అధిక సాంద్రతల్లో ఉండడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. అయితే పచ్చి పాలలో మాత్రమే ఈ వైరస్ ఉందనీ, పాలను వేడి చేసినప్పుడు ఈ వైరస్ నాశనమవుతోందని నిపుణులు అంటున్నారు. అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరించింది. అమెరికాలో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. న్యూయార్క్ టైమ్స్ ప్రకారం ఆరు రాష్ట్రాల్లో కనీసం 13 మందలను ప్రభావితం చేసింది. టెక్సాస్, కాన్సాస్, మిచిగాన్, న్యూ మెక్సికో, ఇడాహో, ఒహియో, నార్త్ కరోలినా , సౌత్ డకోటా లో ఆవులు బర్డ్ ఫ్లూ వైరస్ బారినట్టు గుర్తించారు. టెక్సాస్‌లో ఈ వైరస్ సోకిన తొలి గుర్తించినట్టు డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ ఇన్‌ఫ్లుఎంజా ప్రోగ్రామ్ హెడ్ డాక్టర్ వెన్కింగ్ జాంగ్ తెలిపారు. ఇది పక్షుల నుండి ఆవుకు ఆ ఆవు ద్వారా ఇతర ఆవులకు సోకిందన్నారు.

బర్డ్ ఫ్లూ కారక హెచ్5ఎన్1 వైరస్‌ను 1996లో ప్రారంభంలో తొలిసారిగా గుర్తించారు ఆ తరువాత వేగంగా విస్తరించింది. 2020 నుండి బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందడం వల్ల ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ అడవి పక్షులు, పౌల్ట్రీలు మరణించాయి. అంతేకాదు ఈ వైరస్ మానవులు, పిల్లులు, ఎలుగుబంట్లు, నక్కలు, మింక్ ,పెంగ్విన్‌లతో సహా వివిధ క్షీరదాలకు సోకింది. గత నెలలో, ఆవులు , మేకలుకూడా ఈ జాబితాలో చేరిపోయాయి. ఇది ఇంతవరకు వీటిని ఈ వైరస్ సోకదని భావించిన నిపుణులు ఆశ్చర్యపరిచింది.

తొలి బిడ్డ దక్కలే.. ఇపుడు ఏకంగా ఆరుగురు

పాకిస్థాన్‌లో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. రావల్పిండికి చెందిన జీనత్ వాహీద్ అనే మహిళ ఒకే కాన్పులో ఏకంగా ఆరుగురు బిడ్డలకు జన్మనిచ్చింది. వీరిలో నలుగురు మగ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వీరంతా ఆరోగ్యంగా ఉండటం విశేషం. దీంతో గతంలో ఒక బిడ్డను కోల్పోయిన ఈ జంట సంతోషంలో మునిగి తేలుతున్నారు. సుదీర్ఘ ఆపరేషన్ చేసి మరీ వైద్యులు తల్లీబిడ్డల్ని రక్షించారు. తల్లి, ఆమె ఆరుగురు పిల్లలు ఏ సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ జాఫర్ తెలిపారు. అలాగే శిశువుల శరీర బరువు కూడా సాధారణంగానే ఉందన్నారు. మహిళకు తగిన వైద్య సహాయం, ఆమె కుటుంబానికి సౌకర్యాలు అందించినట్లు ఆస్పత్రి అధికారులు తెలిపారు.

మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

ఢిల్లీ : ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో తీహార్ జైలు శిక్షను అనుభవిస్తున్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా మధ్యంతర బెయిల్ కోసం అప్లయ్ చేశారు. శనివారం బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. కొద్ది రోజుల క్రితం లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేసేందుకు తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ ఆప్ నేత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.ఆ బెయిల్ పిటిషన్‌పై నేడు రౌస్ అవెన్యూకోర్టు విచారణ చేపట్టింది. కేంద్ర దర్యాప్తు సంస్థలతో పాటు సిసోడియా తరపు న్యాయవాది వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును ఏప్రిల్ 30కి రిజర్వ్ చేశారు.

ఈడీ,సీబీఐ ఆరోపణలు

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీని రూపొందించడంలో విధానపరమైన జోక్యం, ప్రత్యేకంగా మద్యం సంస్థల ప్రయోజనాల కోసం సర్దుబాటు చేయడం రాష్ట్ర ఖజానాకు అనేక వందల కోట్ల నష్టం కలిగించడం వంటి చర్యలకు సిసోడియా పాల్పడ్డారని కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. సిసోడియాలో గత ఏడాది ఫిబ్రవరిలో సీబీఐ అరెస్ట్ చేసింది. ఆ తర్వాతి నెలలో ఈడీ అదుపులోకి తీసుకుంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.